మన సమగ్ర

RNI NO:TGTEL/25/A5443

# ప్రజావాణి

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 24.06.2026 | సంపుటి : 01 | సంచిక : 169 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 24.06.2026 | Volume : 01 | Issue : 169 | Pages : 12 | Cost : 2/- |


# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

**- క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై చర్చ?**



**న్యూఢిల్లీ,జూన్ 23 :** కేంద్ర మంత్రివర్గ పునర్వ్య వస్థీకరణపై జోరుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును

మిగతా2లో...

## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

- పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి
- పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్
- కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు



2లో

## రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

**- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి**



**న్యూఢిల్లీ,జూన్ 23 :** ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్

మిగతా2లో...

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

**కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం**

**ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ**

**మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి**



**న్యూఢిల్లీ,జూన్ 23 :** హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి.

మిగతా2లో...



## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

**- గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ,జూన్ 23 :** కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని

మిగతా2లో...

# కుంభకోణాల గనిగా సింగరేణి

- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు



**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ ఓబీ టెండర్లలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. సైట్ విజిట్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపి, ఓబీ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు.

ఈ మొత్తం వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క పాత్ర అత్యంత కీలకమని, ఆయన పర్యవేక్షణలోనే ఈ అక్రమాలు సాగాయని హరీశ్ రావు స్పష్టం చేశారు.

మిగతా2లో...



## పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

**స్వచ్ఛ భారత్ మిషలన్ లక్ష్యాలపై కీలక సూచనలు**

**అధికారలుతో అభివృద్ధి, సంక్షేమాలపై మంత్రి సీతక్క సమీక్ష**

**హైదరాబాద్,జూన్ 23 :** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై

మిగతా2లో...

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

● దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి ● తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి ● పప్పధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి ● మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంస్‌పిపై కొనుగోలు చేయాలి ● తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు ● కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్



**న్యూఢిల్లీ,జూన్ 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,

మిగతా2లో...

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం



● హిందీ మనకు అసవరం లేదు ● తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది ● కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం ● ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన ● ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా ● ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం ● కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం ● అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

**చెన్నై,జూన్ 23 :** తమిళనాడు విద్యార్థు ల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ

మిగతా2లో...

# కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

● హైదరాబాద్ మెట్రో ట్రైన్ పేరుతో ● రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు? ● రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ● ఆస్తులపై సీఎం కన్ను : కేటీఆర్



**మియాపూర్,జూన్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పార్టీ నియోజవకర్గ స్థాయి కార్యకర్తల సమావేశం మియాపూర్‌లోని నేరన్ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైల్ పేరుతో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ఆస్తులపై రేవంత్ రెడ్డి కన్ను పడిందన్నారు. బీఆర్ఎస్ తరపున కార్యకర్తల

మిగతా2లో...

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్‌స్టలెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్‌స్టలెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

# కుంభకోణాల గనిగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైపోవడంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. అంత పెద్ద మొత్తంలో మాయమైన బొగ్గు ఎక్కడ ఉందో యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేసి, దానికి పన్నులు ఎలా చెల్లించారో లెక్కలు తేలాల్సి ఉందన్నారు.

అసలు తవ్వని బొగ్గుకు పన్నులు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఏ ప్రాతిపదికన డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒకప్పుడు లాభాల బాటలో పయనిస్తూ, కార్మికులకు అండగా నిలిచిన సింగరేణిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల గనిగా మార్చేసిందని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ అక్రమాల వెనుక అధికార పక్షానికి చెందిన పెద్దల హస్తం ఉందన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులకు చెందిన శోధ కంపెనీ సైతం ఈ ఓబీ అక్రమాల్లో భాగస్వామిగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపించాల్సింది పోయి, సింగరేణి థర్మల్ ప్రాజెక్టును కూడా క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

### - ఉచిత బీమా పథకం ప్రారభించనున్న సిఎం



**హైదరాబాద్,జూన్ 23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు.

రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఇక్ష-క్షుఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి భవన్‌లో కలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను రాష్ట్రపతి కార్యాలయం ఎక్స్ వేదికగా పంచుకుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చన్న ఊహాగానాలు దేశ రాజధానిలో ఊపందుకున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.కాగా, మంగళవారం ఉదయం కేరళకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జార్జి కురియన్ కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 65 ఏండ్ల కురియన్ కేంద్ర మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారు. జూన్ 21న రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం పూర్తయిన కురియన్‌ను తిరిగి రాజ్యసభకు నామినేట్ చేయకూడదని బీజేపీ నిర్ణయించింది.

# ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

**న్యూఢిల్లీ,జూన్ 23 :** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి. నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు.

మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్ల ను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు.

# కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కష్టంతో గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తన స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లోకి మారారని ఆరోపించారు. ఆయననే గతంలో పదేండ్ల బీఆర్ఎస్ కాలంలో ఒక్క శేరిలింగంపల్లికి రూ.9,500 కోట్లతో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో ఒక ప్రగతి నివేదికను విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు.మరి ఈ రెండేండ్లలో ఎన్ని డబ్బులు నియోజకవర్గానికి తెచ్చారో గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. ?అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని ఆరోపించారు. తులం బంగారం, మహిళలకు రూ.2500 ఇవన్నీ ఎక్కడా అని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్ళీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ హైడ్రా పేరుతో అరచకాలు సృష్టిస్తోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ముస్లింలచే జరుపబడే పర్వదినం మొహర్రం

- త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ
- హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నం పీర్ల పండుగ
- ఈనెల 26న మొహర్రం



**మంథని నియోజక వర్గం, జూన్ 23, ప్రజావాణి:** పీర్ల పండుగ అనేది కర్బలా యుద్ధాన్ని స్మరించుకునే ఉత్సవంగా, ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతాల్లో ముస్లింలచే జరుపబడే సంతాప పర్వదినం. ఈ పండుగ అషుర్ఖానాలుగా పిలువబడే సూఫీ పుణ్యక్షేత్రాల్లో సంతాప కార్యక్రమాల ద్వారా నిర్వహించబడుతుంది. మొహర్రం సందర్భంలో, ఆలంలు గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకెళ్లడం ఈ పండుగలో ముఖ్య ఘట్టంగా ఉంటుంది. ఊరేగింపులో విభిన్న కుటుంబాలు, వ్యక్తులు విరాళంగా ఇచ్చిన అనేక ఆలంలు భాగస్వామ్యం అవుతాయి. ఉదాహరణకు, తెలంగాణలోని నరసర్లపల్లె వంటి కొన్ని గ్రామాల్లో, ఒకే కుటుంబం తరతరాలుగా ఆలంలను విరాళంగా అందిస్తున్న దాఖలాలు ఉన్నాయి. సాంప్రదాయకంగా అనేక శతాబ్దాలుగా, "ఇస్లామిక్ సహచరులు"గా పిలువబడే సున్నీ ఇస్లామీయ పండితులు, తమ అనుచరులను ఇమామ్ హుస్సేన్, అతని కుటుంబ సభ్యులు, సహచరుల త్యాగాన్ని స్మరించుకునే కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రోత్సహిస్తూ ఉన్నారు. ఈ సందర్భాలలో, వారు సలాహ్ (ప్రార్థన)లు నిర్వహించడమే కాకుండా, ప్రవక్త ముహమ్మద్ ద్వారా అహ్లె అల్-బైత్‌పై ఉల్లేఖించిన ఖురాన్ వచనాలు, హదీసులను పఠిస్తూ, నిశ్శబ్దంగా సంతాపం వ్యక్తపరిచి కన్నీటి నివాళులు అర్పిస్తారు. ఈ ప్రక్రియలో శరీరదండన లేదా స్వీయవేదన (ధ్వజమెత్తడం) జరగదు. ఇది ఇమామ్ హుస్సేన్ మరణించిన దినమైన ఆశురా నాడు జరిగే ప్రధాన కార్యచరణల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ రోజున, షియా (ఇమామ్ హుస్సేన్ అనుచరులు) ఆయన చేసిన బలిదానాన్ని స్మరించుకుంటూ, తమను తామే శరీరంపై కొట్టుకుంటూ లేదా స్వీయవేదన కలిగిస్తూ సంతాపాన్ని వ్యక్తం చేస్తారు. గత కొన్ని దశాబ్దాలుగా, హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల్లో "పీర్ల పండుగ" అనే సాంప్రదాయ సంతాప పర్వదినాన్ని ముస్లింలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో, సున్నీ ముస్లింలు ఇమామ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించగా, షియా ముస్లింలు మొహర్రం నెల మొత్తంలో, ముఖ్యంగా ఆశురా రోజున, తమ శరీరాలను స్వీయవేదనకు లోనుచేసి రక్తస్రావం చేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తారు. కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతాల్లో, "గున్నం" అనే అగ్నిగుండం గ్రామంలోని కేంద్ర భాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో తవ్వబడుతుంది. ఈ సందర్భంగా, గ్రామ పరిసరాల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ, పెద్ద మంటలు రేపుతారు. సుమారు వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో, గ్రామమంతటా, అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయి. ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కుబాటుగా, మండుతున్న బొగ్గులపై నడిచే సంప్రదాయాన్ని పాటిస్తారు. అనేక హిందూ మెజారిటీ గ్రామాలలో, పీర్ల పండుగను మత సామరస్యాన్ని ప్రతిబింబించే పండుగగా భావించి, దాని మౌలిక ఆధ్యాత్మిక నేపథ్యాన్ని పక్కన పెట్టి ఉత్సాహంగా జరుపుకుంటారు. అనంతపురం జిల్లాలోని గుగుడు కుల్లయస్వామి ఆలయం వంటి అనేక హిందూ దేవాలయాలు, ఈ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ప్రసిద్ధి గల కేంద్రమవుతాయి.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా బూడిద గణేష్ ఎన్నిక.



**మంథని నియోజక వర్గం, జూన్ 23, ప్రజావాణి:** ఈనెల 20, 21, 22 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల్లో పెద్దపల్లి జిల్లా మంథని నుండి బూడిద గణేష్ ను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో శ్రమజీవులు కార్మికులు కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి జిల్లాలో వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు అణిచివేయబడుతున్న అణగారిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ పేద ప్రజల గుండెచప్పుడుగా ప్రజల గొంతుకగా వ్యవసాయ కార్మిక సంఘం నిలుస్తుందని అన్నారు. శ్రమ దోపిడీకి బానిసత్వానికి కుల వివక్షతకు గురవుతున్న కార్మికులను కర్షకులను సంఘటితం చేసి కార్మిక కర్షక మైత్రి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజెండా అండగా ఉంటుందని తెలియజేశారు. నా ఉద్యమ ప్రస్థానంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న శ్రేయోభిలాషులకు మేధావులకు అభ్యుదయ వాదులకు ప్రజాతంత్ర వాదులకు పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తులు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం 23.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే జెండా అనే లక్ష్యంతో కాశ్మీర్ కోసం ప్రాణాలర్పించిన భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు ప్రాత: స్మరణీయులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ. బలిజాన్ దివాస్ సందర్భంగా వారికి కూనవరం బిజెపి మండల శాఖ ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమమునకు కూనవరం బిజెపి మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ సీనియర్ నాయకులు నోముల రామారావు గీతా శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొని నివాళు అర్పించారు

# స్కూళ్లా.. స్టేషనరీ షాపులా...!

- స్టేషనరీ, యూనిఫాం అన్నీ స్కూల్లోనే కొనాలని హుకుం
- మార్కెట్లో రూ.2 వేలు అయ్యే వస్తువులకు స్కూల్లో రూ.20 వేలు వసూలు
- ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో జోరుగా వ్యాపారం




**హైదరాబాద్/మన ప్రజావాణి (జూన్ 23):** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన స్కూళ్లు ప్రస్తుతం స్టేషనరీ, టైలరింగ్ షాపులుగా మారిపోయాయి. పలు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు కమర్షియల్ కాంప్లెక్స్ లను తలపిస్తున్నాయి. స్టూడెంట్లకు కావాల్సిన యూనిఫామ్ తో సహా పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, బూట్లు, టై, బెల్ట్ తో పాటు, చివరకు బ్యాగ్ సైతం తమ వద్దగానీ, తాము చెప్పిన చోట గానీ కొనాలని ఆదేశాలు జారీ చేస్తున్నాయి. తప్పని పరిస్థితుల్లో కొనేందుకు వెళు తున్న తల్లిదండ్రులకు అక్కడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. బయట మార్కెట్ లో దొరికే ధర కంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువ వసూలు చేస్తూ, పేరెంట్స్ ను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం అకాడమిక్ ఇయర్ ప్రారంభంలో ఈ వ్యవహారం జరుగుతున్నా, ఉన్నత విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**స్కూల్ లోనే స్టేషనరీ షాప్**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11 వేల ప్రైవేట్ స్కూళ్లలో 32 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆయా బడుల్లో ప్రీప్రైమరీ నుంచి టెన్త్ వరకు సెక్షన్లు కొనసాగుతున్నాయి. స్కూల్ ఆవరణలో ఎలాంటి అమ్మకాలు జరపకూడదు. కానీ, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాలు, పట్టణాల్లోని కార్పొరేట్ సంస్థలను ఇదే తంతు.

**పట్టించుకోని ఆఫీసర్లు**

రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ బడుల్లో ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రైవేట్ స్కూళ్లలో బహిరంగంగానే ఈ దందా నడుస్తున్నా ఆఫీసర్లు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యాసంవత్సరం ప్రారంభంలో స్కూళ్లను తనిఖీలు చేస్తామని ప్రకటనలు ఇవ్వడమే తప్ప, ఏ ఒక్క స్కూల్ పైనా కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అయితే, ఆఫీసర్ల అండదండలతోనే మేనేజ్ మెంట్లు ఈ దందా సాగిస్తున్నాయని పేరెంట్స్ ఆరోపిస్తున్నాయి. ఈ దందాను ఆపేలా సర్కారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పలు ప్రైవేట్ స్కూళ్లు వాటి ఆవరణ లోనే స్టేషనరీ షాప్ లను తెరిచేశారు. టెక్స్ బుక్స్, నోట్ బుక్స్. వర్క్ షీట్లు అంటూ అధిక ధరలకు పేరెంట్స్ కు అంటగడుతున్నారు. ఒకటో తరగతి చదివే చిన్నారికి ఏకంగా 20 నుంచి 40 పుస్తకాలు కొనిపిస్తున్నారు. అదే స్థాయిలో నోట్ బుక్కూడా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వీటి అవసరం లేకున్నా సిలబస్, ప్రాక్టీస్ పేరుతో పేరెంట్స్కు అమ్మేస్తున్నారు. ఎల్కేజీ, యూకేజీ పిల్లలకు కూడా కిలోల కొద్దీ పుస్తకాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. బయట మార్కెట్ రూ.1500 నుంచి రూ.2 వేల లోపు వచ్చే పుస్తకాలు, బుక్స్ కిట్కు స్కూళ్లలో రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు చార్జ్ చేస్తున్నారు.

**స్కూళ్లపై చర్యలు ఉండవా..**

దాదాపు అన్ని ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్స్, బుక్స్, స్టేషనరీ అమ్మ కాలు సాగుతున్నాయి. భారీగా రేట్లు వసూలు చేస్తూ, నాణ్యత లేని వాటిని అంటగడుతున్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు బడుల్లో తనిఖీలు నిర్వహించి, ఈ వ్యాపారాలు చేస్తున్న స్కూళ్లపై కఠిన చర్యలు.

**సాక్సులు, షూలనూ వదలట్లేదు..**

ప్రైవేట్ స్కూళ్ల దందా పుస్తకాలకే పరిమితం కాకుండా షూస్, సాక్స్, టై, బెల్టులు, బ్యాగుల వరకు చేరింది. స్టూడెంట్ కు అవసరమైన ప్రతి వస్తువును తమ వద్దే కొనాలని హుకుం జారీ చేస్తున్నారు. కొన్ని స్కూళ్లు రెండు రకాల యూనిఫాంలు (రెగ్యులర్, స్పోర్ట్స్ వేర్) పెట్టి వాటికి వేలల్లో ధర ని ర్ణయించాయి. కొన్ని కార్పొరేట్ స్కూళ్లు మాత్రం ముందుగానే కొన్ని సంస్థలు. షాపుల తో ఒప్పందం. కుదుర్చుకొని వారి వద్దే కొనాలని ఆదేశాలిస్తు న్నాయి. కొన్ని కార్పొరేట్ స్కూళ్లు ఆఫీసర్ల కళ్లు గప్పేందు కు కొత్త దారిని ఎంచుకున్నాయి. స్కూల్లో అమ్మితే ఆఫీసర్లు తనిఖీలకు వచ్చిన సమయంలో ఇబ్బంది అవుతుందన్న భయంతో ప్రత్యేకంగా యాప్స్ రూపొందించాయి. దాని లింక్ ను పేరెంట్స్కు పంపించి యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత అందులో ఆర్డర్ చేయాలని చెబుతున్నారు. తర్వాత డెలివరీ చార్జీల పేరుతో అదనంగా వసూలు చేసి వస్తువులను హోం డెలివరీ చేస్తున్నారు.

# పెద్దపల్లి పట్టణంలో విస్తృత పర్యటన

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 23:** సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు ఓపెన్ ప్లాట్లు జలమయమవడం, డ్రెయిన్లు మూసుకుపోయి మురుగునీరు రహదారులపైకి చేరిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మంగళవారం ఉదయం పట్టణంలోని 11, 18, 30వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. దాదాపు రెండు గంటల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ సమస్యలను స్వయంగా పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టారు. డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, నీటి నిల్వలను తొలగించేందుకు అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని ఓపెన్ ప్లాట్ల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై మున్సిపల్ చట్టం--2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు డ్రెయిన్లలో చెత్తాచెదారం వేయడం వల్లనే మురుగునీటి ప్రవాహం నిలిచిపోయి ఇళ్లలోకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో కౌన్సిలర్లు మక్సూద్ బేగం, హీనా-ఆదిల్ ఖాన్, నాయకులు శంషీర్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు అధికారులు సాగర్, వసీం, చరణ్, సమీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, జవాన్లు వేణు, అనిల్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తక్షణమే మత్తు డాక్టర్ ను మరియు 100 పడకల ఆసుపత్రి నిబంధనల ప్రకారం అదనపు వైద్య సిబ్బంది నియమించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్





**ప్రజావాణి ప్రతినిధి చింతూరు మండలం జూన్ 23.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం) ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తక్షణమే మత్తు డాక్టర్ ను మరియు 100 పడకల ఆసుపత్రి నిబంధనల ప్రకారం అదనపు వైద్య సిబ్బంది నియమించాలని పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు మాట్లాడుతూ చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మత్తు డాక్టర్ గా సేవలందించిన కోటిరెడ్డి ఇటీవల రిటైర్ అయ్యి ఆయన పదవి విరమణ చేసినప్పటి నుండి హాస్పటల్లో మరొక మత్తు డాక్టర్ లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు ప్రసవ ఆపరేషన్ లు పూర్తిగా నిలిచిపోయాయని దీనివల్ల చింతూరు పరిధిలో నాలుగు మండలాల గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఈ హాస్పిటల్ లో నెలకు 20 నుండి 30 వరకు ప్రసావ ఆపరేషన్లు విజయవంతంగా జరిగేవని, దీనివల్ల స్థానిక ఆదివాసీలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందలేదని. కానీ ప్రస్తుతం ఇక్కడ ఆపరేషన్లు జరగకపోవడం వల్ల గర్భిణీలను అత్యవసర పరిస్థితుల్లో భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల పేద ఆదివాసి కుటుంబాలు అప్పులు పాలై తీవ్ర ఆర్థిక నష్టాన్ని సవిశిస్తున్నారని అన్నారు. తక్షణమే మత్తు డాక్టర్ను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చింతూరు ప్రభుత్వ ఆస్పటల్ 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినప్పటికీ దానికి తగినట్లుగా మెడికల్ ఆఫీసర్ స్పెషలిస్టులు డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది నియామకం పూర్తి స్థాయిలో జరగలేదని అన్నారు. దీనివల్ల పెరిగిన రోగుల సంఖ్యకు సరిపడ వైద్య సేవలు అందడం లేదని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజల ప్రాణాలను వారి ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని చింతూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తక్షణమే ఒక మత్తు డాక్టర్ను నియమించాలని, అలాగే 100 పడకల ఆసుపత్రి నిబంధన ప్రకారం అవసరమైన మెడికల్ ఆఫీసర్లను ఇతర సిబ్బందిని భక్తి చేసేందుకు తగిన స్వరవ చూపించవలసిందిగా శ్రీ గౌరవ పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆదివాసీల ఆరోగ్యం పట్ల సానుకూలంగా స్పందించి ఈ సమస్యను త్వరి తగతిన పరిష్కరించాలని పోలవరం జిల్లా కలెక్టర్ ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్ రెడ్డి, రంపచోడవరం అధ్యక్ష కార్య దర్శులు సాధల విద్యాసాగర్, తీగల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో ఇందిరమ్మ చీరల పంపిణీ

- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ భరోసా ఎమ్ ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి






**జూన్ 23: (ప్రజావాణి)** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కుషాయిగూడ లక్ష్మీ కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ,అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ స్ఫూర్తితో ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందిస్తాం కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత గౌరవం, స్థానం ఉంటుంది అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేసి చూపించాం త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తాం మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ తో ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి అని అన్నారు. వందలాది మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే రైతుకు భవిష్యత్ భరోసా



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 23** కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చల్ల శ్రీలత రెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కే.వి కే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేష్ మాట్లాడుతూ రైతులు పొలం సంరక్షణ, మిశ్రమ పంటల సాగు, జీవన ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలను రైతులు అవలంబించాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని రైతులకు సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి రైతులను ఉద్దేశించి ఆధునిక, ప్రకృతి ఆధారిత సాగు విధానాలపై అవగాహన కల్పించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్వత అశోక్ రెడ్డి మాట్లాడుతూ చీడపీడల నివారణకు ఉపయోగపడే వివిధ రకాల సహజ కషాయాల తయారీ విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డీ నరేష్, సిహెచ్ నరేష్, ఎ.కిరణ్, డాక్టర్ పి. అక్షిత్ ఎన్.సుగంధి, ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, కంచర్ల నరసింహారెడ్డి కనువింత రెడ్డి అశోక్ రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, చిలుకూరు రమేష్, చిట్టిబాబు, మంజూల, కుంకడ వెంకటేశ్వర్లు, చందా సుధాకర్ రెడ్డి, ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి ల, సంతోష్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, శోభా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, రైతు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాగుకు బ్రేక్..రైతులకు కన్నీరు...

● భారీగా పడిపోయిన వర్షపాతం.. కారణాలివే...?

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 23** వర్షాకాలం వచ్చిందంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. పొలాలు దున్ని...విత్తనాలు చల్లి పచ్చని పంటల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తారు. కానీ ఈ ఏడాది వరుణదేవుడు కన్నెర్ర చేశాడు. రుతుపవనాలు ముఖం చాటేశాయి. దేశ వ్యాప్తంగా వర్షాల లేమితో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వర్షపాతం ఏకంగా 42 శాతం పడిపోవడంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది.ఈ వర్షాభావ సంక్షోభం రైతులను తీవ్రంగా బాధిస్తోంది. ప్రత్యామ్నాయ స్వల్పకాలిక పంటల వైపు మళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి. నైరుతి రుతుపవనాలు ఈ జూన్ నెల ప్రారంభంలో కాస్త ఆశలు రేకెత్తించినా..ఆ తర్వాత క్రమంగా బాగా బలహీనపడ్డాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం ఏకంగా 42 శాతం మేర పడి పోయింది. ముఖ్యంగా మధ్య భారతదేశంలో వర్షా ధారిత ప్రాంతాల రైతులు తీవ్ర నిరాశలో కూరుకు పోయారు. వర్షాలు సమృద్ధిగా కురవక పోవడంతో వరి , పత్తి , నూనెగింజలు , పప్పు ధాన్యాల సాగు



భారీగా ఆలస్యం అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. మహారాష్ట్రలో అత్యధికంగా 82 శాతం వర్షపాతం లోటు నమోదు కాగా..జార్ఖండ్ లో 69 శాతం..ఛత్తీస్‌గఢ్‌లో 67 శాతం లోటు ఉంది. మధ్య ప్రదేశ్ , ఒడిశా రాష్ట్రాల్లోనూ సగానికి పైగా వర్షాలు తగ్గాయి. త్వరలో వర్షాలు ఊపందుకోకపోతే ఈ ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు వానలు రాకపోవడంతో కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. తక్కువ సమయంలో చేతికొచ్చే సోయాబీన్ , మొక్కజొన్న లాంటి పంటలు వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. మహారాష్ట్ర మరాఠ్వాడా ప్రాంతంలో కంది పంట వేసేందుకు అన్నదాతలు వానల కోసం ఆకాశం వంక చూస్తున్నారు. మరో రెండు వారాలు చూసి అప్పటికీ వానలు పడకపోతే సోయాబీన్ సాగు చేసేందుకు రెడీ అవు తున్నారు. సాధారణంగా జూన్ మూడో వారం నాటికి మహారాష్ట్రలో రుతు పవనాలు చురుగ్గా మార తాయి. కానీ ఈసారి పరిస్థితి ఏమాత్రం ఆశా జనకంగా లేదు. ఎల్ నినో ప్రభావంతో ఒకవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొంటే..కొన్ని రాష్ట్రాల్లో ఆశ్చర్యకరంగా అంచనా లకు మించి వానలు పడు తున్నాయి. రాజస్థాన్ లో 41 శాతం , ఆంధ్రప్రదేశ్ లో 3 శాతం సాధారణం కంటే అదనంగా వర్షాలు కురి శాయి. పంజాబ్ , హర్యానా రాష్ట్రాల్లో కాలువలు , భూగర్భ జలాల ఆధారంగా వరినాట్లు మొదలయ్యాయి. రానున్న రోజుల్లో పరిస్థితులు మారతాయని వాతావరణ శాఖ చెబు తోంది. జూన్ 23 నాటికి తెలంగాణ , మహారాష్ట్ర , ఒడిశా , జార్ఖండ్ సహాపలు రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ కూడా అప్రమత్తమైంది. తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న 197 జిల్లా లను గుర్తించి..అక్కడి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక కంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేస్తోంది.

# శ్రీశైలం దేవస్థానం లోని కళ్యాణకట్ట దగ్గర ఆకస్మిక తనిఖీ

- కళ్యాణకట్టలో నిరంతరం శుచీశుభ్రతలను పాటించాలి
- సిబ్బంది సమయపాలనను పాటించడం ఎంతైనా అవసరం
- సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలి
- ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు



**నంద్యాల జిల్లాశ్రీశైలం జూన్ 23 (ప్రజావాణి)** దేవస్థానం కల్యాణకట్టలో నిరంతరం శుచీశుభ్రతలను పాటిస్తుండాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు అన్నారు.ఈ రోజు ( 23.06.2026) ఉదయం వారు దేవస్థానం కల్యాణకట్టను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కల్యాణకట్ట కౌంటరును తనిఖీ చేశారు. కల్యాణకట్టలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణకట్టలో శుచీశుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కల్యాణకట్టను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది అందరు కూడా సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు.అదేవిధంగా కేశఖండానికి వచ్చే భక్తులు అధిక సమయం వేచివుండకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా భక్తులతో మర్యాదగా మెలగాలని క్షురకులకు మరియు కౌంటరు సిబ్బందికి సూచించారు. కల్యాణకట్టలో విద్యుద్దీపాలు, ఫ్యాన్లు సజావుగా పనిచేసే విధంగా సంబంధిత సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వీటిని పరిశీలిస్తుండాలన్నారు. సిబ్బంది ఏకరూప దుస్తులు ధరించాలని అన్నారు.తరువాత కల్యాణకట్ట వద్ద భక్తులతో ముఖాముఖిగా సంభాషించి దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రైతు వేదికలో సన్న వరి విత్తనాల పంపిణీ

- రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది:
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 23:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో వానాకాలం సీజన్ సందర్భంగా నిర్వహించిన విత్తన మేళా మరియు రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై సన్న వరి విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.1,750 కోట్ల నిధులు కేటాయించగా, పెద్దపల్లి నియోజకవర్గ రైతుల ఖాతాల్లో రూ.88.40 కోట్ల బోనస్ జమ చేసినట్లు చెప్పారు. ఇందులో సుల్తానాబాద్ మండలానికి రూ.16.12 కోట్లు, కాట్నపల్లి గ్రామానికి రూ.62.91 లక్షలు, నర్సయ్యపల్లికి రూ.25.75 లక్షలు, బొంతకుంటపల్లి రైతులకు రూ.33.15 లక్షల బోనస్ అందినట్లు వివరించారు.విపక్షాల విమర్శలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం శాస్త్రీయంగా ఎంపిక చేసిన పంట రకాలను ప్రోత్సహిస్తుంటే



తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం వరి,మొక్కజొన్న, కందులు వంటి పంటల కొనుగోలులో రైతులకు సరైన మద్దతు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు సాంబ మసూరి (బీపీటీ ), తెలంగాణ సోన, హెచ్ఎమ్‌టీ సోన, జై శ్రీరామ్, కూనారం సన్నలు (1638), వరంగల్-4444 (సిద్ధి), కె ఎన్ ఎం -7715 అనే ఏడు రకాల సన్న వడ్లను మాత్రమే సాగు చేయాలని సూచించారు. ఈ రకాలకే ప్రభుత్వం బోనస్ అందిస్తుందని స్పష్టం చేశారు.అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని రైతులకు సూచించారు.





ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గ్రామ సర్పంచ్, వ్యవసాయ శాఖ అధికారులు, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేతన ఒప్పంద కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి



● కార్మిక సంఘం సీఐటీయూ డిమాండ్.

**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జూన్ 23**రామగుండం అర్జీ టూ ఏరియా దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది బొగ్గు గని కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 12 వ వేతన ఒప్పంద ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యాలు కాలయాపన చేయకుండా వెంటనే ప్రారంభించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అర్జి టు ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికుల అందరి తరపున తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఐదేళ్లకోసారి జరిగే వేతన సవరణపైనే కార్మికుల జీవిత ప్రమాణాలు,వారి కుటుంబాల ఆర్థిక భద్రత ఆధారపడి ఉంటాయని గుర్తుచేశారు. సాధారణంగా పాత ఒప్పందం గడువు ముగియడానికి ముందే కొత్త కమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరపాల్సి ఉండగా,ఈసారి కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్‌లను తెరపైకి తెచ్చి కావాలనే ఆలస్యం చేస్తోందని విమర్శించారు.కొత్త లేబర్ కోడ్‌లలోని నిబంధనల ప్రకారం 51 శాతం ఓట్లు సాధించిన సంఘానికే గుర్తింపు ఇవ్వాలనే అహేతుకమైన నియమాల వల్లే ఈ ప్రక్రియ స్తంభించిపోయిందని,ఇది కార్మికులలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని విస్మరించి, బొగ్గు గని కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తూ,వారి హక్కులను మాత్రం కాలరాస్తోందని మండిపడ్డారు.కేవలం వేతనాలే కాకుండా ప్రమోషన్లు,పెన్షన్,వైద్య సదుపాయాలు మరియు సంక్షేమ ఉపసంఘాల ఏర్పాటు కూడా ఈ జాప్యం వల్ల నిలిచిపోయాయని పేర్కొన్నారు.జూలై 1న దేశవ్యాప్త డిమాండ్ డే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై ఒకటవ తేదీన కోల్ ఇండియా వ్యాప్తంగా మరియు సింగరేణిలోని అన్ని ఏరియాల్లో డిమాండ్ డే పేరుతో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కుంట ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.జూలై 1 లోపు వేతన ఒప్పంద కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో, రాబోయే రోజుల్లో బొగ్గు గనుల్లో కార్మిక హక్కుల రక్షణ కోసం,సంస్థ మనుగడ కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు గా హెచ్చరించారు.

# ఎల్పిజి టూ పిఎన్జీ కనెక్షన్ కు ఈనెల 30తో గడువు పూర్తి...?

- జూన్ 30 తర్వాత గ్యాస్ కనెక్షన్ రద్దు..?
- మీరు ఉన్నారా జర జాగ్రత్త..?

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 23** ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ నుండి పీఎన్‌జీ కనెక్షన్‌లకు మారేందుకు వినియోగ దారులకు ఇచ్చిన గడువు జూన్ 30తో ముగియ నుంది. మార్చిలో ఇరాన్- అమెరియా యుద్ధం వల్ల పెట్రోలియం , సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. అదేంటంటే..ఒక కుటుంబం ఎల్పీజీ , పిఎన్జీ కనెక్షన్ రెండింటినీ కలిగి ఉండకూడదు. పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నచోట పీఎన్‌జీలోకి మారాలి. తమకు ఉన్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కనెక్షన్లను సరెండ్ చేయాలి. ఇందుకు 90 రోజుల గడువు ఇవ్వగా.. జూన్ 30తో ముగుస్తుంది. దీంతో ఆ తర్వాత ఏం జరుగుతుందనేది సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. పీఎన్‌జీలోకి మారని వినియోగదారుల ఎల్పీజీ కనెక్షన్లను రద్దు చేస్తారా..? అనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.

ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు కట్...?

ఒక ప్రాంతంలో పిఎన్జీ మౌలిక సదుపాయాలు ఉండి , గడువు గురించి ఒక కుటుంబానికి తెలియజేసి నప్పటికీ వారు మారకపోతే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్‌ను నిలిపివేసే అవకాశముంది. ఇప్పటికే పిఎన్జి కనెక్షన్ కలిగి ఉండి ఇంకా ఎల్పిజి సిలిండర్లను



ఉపయో గిస్తున్న వారు వాటిని తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ఎందు కంటే ఒక కుటుంబం రెండు కనెక్షన్లను ఉపయోగించ కూడదనే నిబంధన ఉంది. ఒకవేళ పిఎన్జి ఇంకా ఒక ప్రాంతానికి చేరుకోకపోతే అక్కడ పైపుల ద్వారా గ్యాస్ అందుబాటులోకి వచ్చే వరకు ఎల్పిజి కనెక్షన్‌ను ఉపయోగించు కోవచ్చు. దేశవ్యాప్తంగా సుమారు లక్ష కుటుంబాలు ఇప్పటికే పీఎన్‌జీకి మారాయి. మార్చి 2026 నుండి 10.02 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లకు గ్యాసిఫి కేషన్ చేయబడింది. మరో 3.22 లక్షల కనెక్షన్లకు మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయి. దీంతో పీఎన్జీ కనెక్షన్ల మొత్తం 13.24 లక్షలకు చేరుకుంది. దాదాపు 9.94 లక్షల మంది వినియోగదారులు కొత్త కనెక్షన్ల కోసం నమోదు చేసుకున్నారు. ఇక డెడ్ లైన్ కొద్ది రోజులు మాత్రమే...



గడువు తేదీకి కేవలం కొన్ని రోజులే మిగిలి ఉన్నందున ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండవద్దని అధికారులు సూచిస్తున్నారు. ముందుగానే జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వ ఆదేశాలు పాటించడం వల్ల వంటగ్యాస్ సరఫరాలో చివరి నిమిషంలో కలిగే అంతరాయాలను నివా రించవచ్చు. ఇక పైపుల ద్వారా వచ్చే గ్యాస్‌కు మారే ప్రక్రియను సులభతరం చేసుకోవచ్చు. తమ ప్రాంతంలో పైపుల ద్వారా గ్యాస్ సేవ అందుబాటులో ఉన్నప్పటికీ..ఇంకా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఉప యోగిస్తుంటే జూన్ 30 లోపు దరఖాస్తు చేసు కోవడం ప్రారంభించాలని అధికారులుసూచిస్తున్నారులేకపోతే ప్రస్తుతం ఉన్న ఎల్పీజీ కనెక్షన్ రద్దయ్యే ఛాన్స్ ఉంది. ఇప్పటికైనా వినియోగదారులు అలర్ట్ అయితే మంచిదని చమురు కంపెనీలు సూచిస్తున్నాయి.

# బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రపంచం ఆకర్శించే అభివృద్ధి చేశాం

● బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ( ప్రజావాణి )మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి** గాడిపల్లి పరమేశ్వర్ మంగళవారం నాడు మియాపూర్ నరేన్ గార్డెన్లో శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి శేర్లింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయలతో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా అభివృద్ధి చేశామని కానీ ఇక్కడున్న ఎమ్మెల్యే కనీసం జ్ఞానం లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమయంలోనే 9000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్న విషయం తానే చెప్పుకుని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు అలాగే ఎస్ఐఆర్ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.. అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని తులం బంగారం మహిళలకు 2500 ఇవన్నీ ఎక్కడా అని ప్రశ్నించారు... కేసీఆర్ మళ్ళీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని .అన్ని రంగాలు కుచించుకుపోయి ప్రజల జీవన ప్రమాణాలు అధ పాతాళానికి వెళ్లాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఎస్ఐఆర్ విషయంలో ఓటు ఏ విధంగా కాపాడుకోవాలన్నది తెరపై వివరణ ఇచ్చారు అలాగే సభ్యత్వ నమోదుకు సంబంధించి బి .ఆర్ .ఎస్ పార్టీ యాప్ త్వరలోనే రాబోతుందని నేరుగా అందులోనే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ







**మన సమగ్ర ప్రజావాణి జూన్ 23 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సంగుపేట చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్ లో నిర్వహించిన అందోల్ నియోజక వర్గ బూత్ లెవెల్ ఏజెంట్స్ లతో అవగాహన, శిక్షణ శిబిరం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు.ఈ సమావేశం లో సర్ పై మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు బూత్ లెవెల్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితా లో తప్పుల సవరణ కు కృషి చేయాలన్నారు. ఓటర్ తన ఓటు హక్కు ను కలిగి ఉండేలా చైతన్యాన్ని పెంపొందించాలన్నారు. (సర్) పై ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్స్ అవగాహన కలిగి ఉండాలన్నారు.( సర్) యొక్క ముఖ్య ఉద్దేశం పై అవగాహన కల్పించారు.ఈ సమావేశం లో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డా. సంజీవ రెడ్డి. డీసీసీ ప్రెసిడెంట్. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్ . అన్ని మండలాల ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాజప నేతకు నివాళులర్పించిన జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**చిలుకూరు జూన్23(ప్రజావాణి):** చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ తండ్రి భాజపా సీనియర్ నాయకులు ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ బత్తిని పుల్లయ్య పరమపదించారు వారి భౌతిక గాయానికి సూర్యాపేట బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పుల్లయ్య జన్మతో స్వాహా రామ భక్తులని కర సేవలో పాల్గొన్న యోధులని తన ఇద్దరు కుమారులను కూడా రామ భక్తి మార్గములో నడిపారని ఆమె కొనియాడారు పుల్లయ్య కుమారులు వీరస్వామి బత్తిని శ్రీనివాసుని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ బాబు, ఆకుల బిక్షమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కవిత రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, బూరా మల్సూర్, శకుంతల, కనగాల నారాయణ, చిలుకూరు మండల అధ్యక్షులు పొరెల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహా వర్మ, కొండ శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు తిపిరిశెట్టి బసవయ్య, సీనియర్ నాయకులు మోదుగు శ్రీనివాసరెడ్డి, మునిగంటి నాగచారి ,అక్కినపల్లి వీరాచారి, మీసాల మట్టయ్య, కొండ భూషయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయం దౌర్భాగ్యకరం : పోకల



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 23** రేషనలైజేషన్ పేరుతో రేవంత్ సర్కార్ మన రాష్ట్రం లోని 23 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయం దౌర్భాగ్యకరమని భాజపా సూర్యపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు ఆగ్రహించారు మంగళవారం ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్ పిలుపుమేరకు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపీ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబ విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వశీ కంకణం కట్టుకుందని, ఇలాంటి దుశ్చర్యను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి పరిషత్,భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి తగు గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో రవి, ముఖేష్, గోపి, సతీష్, భాజపా నాయకులు మలికంటి శ్రీనివాస్,చామకూరి వెంకటేశ్వర్లు,షేక్ మీరా, లక్ష్మాధి, మండవ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ విజయవంతం







**నంగునూరు , జూన్ 23 ప్రజావాణి)** ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నంగునూరు మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త పాఠశాల బంద్ విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు పెద్ది లవకుమార్, తుపాకుల మధుకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని కోరారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020)ను అమలు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో సింధు ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రపురం, జూన్ 23 (ప్రజావాణి):** మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.సింధుఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ డేటా పరిశీలన కార్యక్రమం అత్యంత కీలకమని, ప్రతి బూత్ స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, అనర్హుల తొలగింపు, డూప్లికేట్ ఓట్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి బూత్‌కు ఇద్దరు సభ్యులను నియమించి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సభ్యత్వాన్ని విస్తరించడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కుంభకోణంపై కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు

- లోతైన విచారణ జరిపితే మరిన్ని అవినీతి గుట్టలు బయటపడతాయని ఆరోపణ
- లోతైన విచారణతో కోట్ల అవినీతి బయటపడుతుందన్న అరుణ రాఘవరెడ్డి
- సోషల్ మీడియా పోస్టులపై కార్యకర్తల వేధింపులు ఖండన



**ప్రజావాణి వేములవాడ టౌన్ 23 జూన్ 2026** రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ నాయకుల పాత్రపై సమగ్ర దర్యాప్తు జరపాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు రామ్మోహన్‌రావు,కిషన్‌రావు మాట్లాడారు. విచారణలో ఇప్పటి వరకు బయటపడింది "రవ్వంత మాత్రమే"నని, లోతైన దర్యాప్తు జరిగితే కోట్ల రూపాయల అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వస్తాయని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి నకిలీ ట్రాక్ షీట్లతో ధాన్యం విక్రయించినట్లు పోలీసులు గుర్తించారని పేర్కొన్నారు. ధాన్యంతో పాటు మక్కల కొనుగోళ్లలో కూడా నకిలీ పత్రాల ద్వారా అక్రమాలు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. రుద్రంగిలో ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వెనుక కూడా అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సంబంధించిన ట్రాక్ షీట్లు ఇప్పటికీ అందక ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ధాన్యం తరలించిన లారీలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల వద్ద ఉన్నప్పటికీ రైతులకు స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో పత్రికా కథనాలు పంచుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు వేధిస్తున్నారని, చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడిని రాత్రివేళ అదుపులోకి తీసుకోవడాన్ని ఖండించారు. ధాన్యం కుంభకోణంపై నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేస్తాం

- పట్నం మహేందర్ రెడ్డి
- మల్కాజిగిరి కార్పోరేషన్ లో చీరల పంపిణీ
- మహిళా సంఘాల టీ స్టాల్స్ ప్రారంభించిన మహేందర్ రెడ్డి






**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 23, (ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి తపిస్తుందని ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి కాప్రా సర్కిల్ కుషాయిగూడ లోని లక్ష్మీ గార్డెన్ లో ఎంఎల్ సీ దయానంద్, ఎమ్ ఎమ్ సి కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమీషనర్ రాధికాగుప్త లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల టీ స్టాల్స్ ప్రారంభించారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సరూర్ నగర్ ప్రాంతాలకు చెందిన 5,62,421 మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలలో మహిళ సాధికారిక కోసం ప్రాధాన్యతనిస్తుంది. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ 4 నియోజకవర్గాలలో 5 లక్షల 62, 421 మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాంఅన్నారు రేషన్ కార్డులు పంపిణీ లో, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత సరఫరాలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నం అన్నారు. వీరిలో 2,53,056 మంది ఎస్ హెచ్ జీ గ్రూపుల మహిళలు, అలాగే గ్రూపులలో లేని 3 లక్షల 13 వేల 539 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం అని వివరించారు. కార్పొరేషన్ పరిధిలో 26,601 ఎస్ హెచ్ జీ గ్రూపుల కు చెందిన 2,66,010 మహిళలకు గత ఏడాది రూ. 576 బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేయగా, ప్రస్తుత 2026-27 లో 31.53 కోట్ల బ్యాంకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 ఆర్టిసి డిపోలలో గత మూడేళ్ల కాలంలో 4 కోట్ల 15 లక్షల మంది మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలకు అవకాశాలు కల్పించగా ఇందుకు సంబంధించి 10 15 కోట్లను ప్రభుత్వం భరించిందని వెల్లడించారు. డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ జిల్లా కలెక్టర్ విజేందర్ రెడ్డి,అడీషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సూచలను పాటిద్దాం

- పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం
- ఎస్ఐఆర్ పై క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలి
- నికార్సైన గులాబీ సైనికులకు పార్టీ అండగా ఉంటుంది
- కార్యకర్తలే కారు డ్రైవర్లని తెలిపిన కేటీఆర్
- వర్కింగ్ ప్రెసిడెంట్ ను ప్రత్యేకంగా సన్మానించిన చిర్రా
- కేటీఆర్ కు ఫోటో ఫ్రేమ్ అందజేసిన రవీందర్ యాదవ్
- సమావేశంకు వచ్చిన కేటీఆర్ ఘన స్వాగతం
- శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాం
- ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి







**శేరిలింగంపల్లి,జూన్ 23(మన సమగ్ర ప్రజావాణి):-** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచలను ప్రతి ఒక్కరం పాటిద్దామని, క్షేత్రస్థాయిలోకి ఎస్ఐఆర్ పై అవగాహనను తీసుకువెళ్దామని ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు ఎస్ఐఆర్ పై పని చేయాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని కోరారు .మంగళవారం మియాపూర్ లో జరిగిన ఎస్ఐఆర్ మరియు కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించిన ఆయన. ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్ రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన చిర్రా రవీందర్ యాదవ్,అనంతరం మాట్లాడుతూ,కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ భారాస మాత్రమేనని చెప్పారు. సమావేశంలో సైతం కార్యకర్తలే పార్టీకి బలమని కేటీఆర్ చెప్పారని, కారు డ్రైవర్లు కార్యకర్తలు ,ఉద్యమకారులేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు నిరంతరంగా కృషి చేయాలని కోరారు. కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ వ్యాప్తంగా గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు శిక్షణ కార్యక్రమం

- పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 23:** హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ మెర్క్యూర్‌లో కమిషనర్ మరియు డైరెక్టర్, మున్సిపల్ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (CDMA), ఐఏఎస్ అధికారి డాక్టర్ టి.కె. శ్రీదేవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు, నీటి బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లు 100 శాతం జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తా : వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి

● బీజేపీ సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు





**ప్రజావాణి,నంగునూరు, జూన్ 23:**నంగునూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికైన వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతుకు చేరవేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు.రైతాంగం దేశానికి వెన్నెముక అని, రైతుల అభ్యున్నతే భారత దేశ అభివృద్ధికి మూలాధారమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో కిసాన్ మోర్చా కమిటీలను బలోపేతం చేసి రైతులను సంఘటితం చేయడంతో పాటు వారి హక్కుల సాధన కోసం పోరాడుతామని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, మెదక్ ఎంపీ మాధవ్ నేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైశంకర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాబి వృద్ధి, గ్రామీణాభివృద్ధే తన ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి,జీడిపల్లి రజినీకర్ రెడ్డి,కోల శ్రీకాంత్ గౌడ్,బూరుగు శ్రీనివాస్ గౌడ్,పోలసాని కృష్ణ,కట్కూరి భూపాల్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,కోల సతీష్ గౌడ్, తిరుపతి రెడ్డి,తుపాకుల నరేష్, రత్నాకర్ రెడ్డి,పెద్ది లవకుమార్, కిసాన్ మోర్చా కార్యకర్తలు, రైతులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో 'విప్ కు విన్నపం'

● పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్, జిల్లా అధ్యక్షుడు దండు వినోద్..



**ప్రజావాణి వేములవాడ టౌన్ 23 జూన్ 2026**వేములవాడ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ మీడియాతో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో "విప్ గారికి విన్నపం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల సమస్యలు, వినతులను క్షేత్రస్థాయి నుంచి సేకరిస్తామని పేర్కొన్నారు. అలా సేకరించిన సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్క ప్రజా సమస్యను నేరుగా ప్రభుత్వ విప్ దృష్టికి చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక వినూత్న వేదికగా నిలుస్తుందని రజిని కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎరువులు,విత్తనాలు అధిక ధరకు విక్రయించకూడదని

● జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్ 23** :మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని యశీ ర్ పెంటయ్య ఫర్టిలైజర్ మరియు సురేష్ ఏజెన్సీ దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టిక,నిలువల రిజిస్టర్ ను పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు.కలెక్టర్ తో పాటు తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఉన్నారు.

# ప్రచారంలో కాదు.. కష్టాల్లో అండగా నిలుస్తాం: చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

● కాంగ్రెస్‌కు షాక్.. 50 మంది యువకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక





**గుమ్మడిదల, జూన్ 23 (ప్రజావాణి):** యువతను ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, వారి కష్టసుఖాల్లో అండగా నిలబడటమే నిజమైన నాయకత్వ లక్షణమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం పగలు రాత్రి కష్టపడే యువతను ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. పార్టీ కోసం నిలబడిన వారికి అవసరమైన సమయంలో అండగా నిలవడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు. యువతను ఉపయోగించుకుని వదిలేయడం కాకుండా వారికి భరోసా కల్పించే నాయకత్వాన్ని చూసే నేడు పలువురు యువకులు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు.

బీఆర్ఎస్ కార్యకర్తల గౌరవం, యువత సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. యువత భారీ సంఖ్యలో పార్టీలో చేరడం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు నాంది పలుకుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నవీన్, జహంగీర్, విష్ణు, అఖిల్, తేజ, సందీప్ రెడ్డి, మహేందర్, సిద్ధు, మనోహర్, మల్లేష్, సందీప్, బన్నీతో పాటు పలువురు యువకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, పార్టీ నాయకులు హుస్సేన్, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, మహేష్, మురళి, గౌస్ రవి, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనభీమయ్యకు ఘన సన్మానం



**జమ్మికుంట 23(ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి భీమయ్యకు ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అలాగే ఇల్లంతకుంట ప్రెస్ రిపోర్టర్‌గా నంది అవార్డు అందుకున్న సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతుల శ్రీనివాస్ లింగాల లింగారావు బండి పవన్ మారెపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భీమయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారుసామాజిక సేవా కార్యక్రమాలు ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా సేవలు అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు ఊపిరి

- కొత్త స్థలంపై కేంద్రానికి ప్రతిపాదనలు
- 10 రోజుల్లో ఫీజిబిలిటీ నివేదిక ఇవ్వాలని అధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం
- రాంమోహన్ నాయుడిని కలిసిన మంత్రులు తుమ్మల, ఉత్తమ్
- జులైలో మామునూరు ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన





**హైదరాబాద్/మన ప్రజావాణి (జూన్ 23):** దశాబ్దాలుగా భద్రాద్రి జిల్లావాసులు ఎదురుచూస్తున్న గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఇప్పటికే ప్రతిపాదించిన స్థలాలు సాంకేతిక కారణాలతో అనుకూలం కాదని తేలడంతో ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించిన ప్రభుత్వం, అక్కడ సాధ్యాసాధ్యాల పరిశీలనను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడిని కలిసి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు.

గత రెండు ప్రతిపాదనలకు సాంకేతిక అడ్డంకులుః

కొత్తగూడెం సమీపంలో గతంలో ప్రతిపాదించిన రెండు స్థలాల్లో విద్యుదీకృత రైల్వే మార్గం, కొండలు అత్యంత సమీపంలో ఉండటం వల్ల విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భద్రతా ప్రమాణాలు నెరవేరడం లేదని ఫీజిబిలిటీ అధ్యయనాల్లో తేలిందని మంత్రి తుమ్మల వివరించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మరో అనుకూలమైన స్థలాన్ని గుర్తించి, దానిపై సమగ్ర నివేదిక రూపొందించేందుకు ఏవియేషన్ సంస్థను నియమించినట్లు తెలిపారు.

కొత్త స్థల ప్రతిపాదనపై 10 రోజుల్లో నివేదికః

కొత్తగా ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి ఫీజిబిలిటీ నివేదికను పది రోజుల్లో అందజేయాలని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రక్రియలను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

మామునూరు ఎయిర్‌పోర్టుకు త్వరలో శంకుస్థాపనః

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే వరంగల్ జిల్లా మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణాలపై చర్చలు జరిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయానికి జులైలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు ఈ సందర్భంగా వెల్లడించారు. అదేవిధంగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టును త్వరలోనే రక్షణశాఖ ద్వారా అనుమతులు పొంది, వారి ద్వారానే నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

భద్రాచలం భక్తులకు వరంః

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఏటా లక్షలాది మంది భక్తులను ఆకర్షిస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని చెప్పారు.

పారిశ్రామిక, విద్యా రంగాలకు కొత్త ఊపుః

సింగరేణి బొగ్గుగనులు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ, బీపీఎల్ వంటి ప్రముఖ పరిశ్రమలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇప్పటికే ప్రత్యేక పారిశ్రామిక గుర్తింపు పొందిందని తుమ్మల తెలిపారు. జిల్లాలో ఉన్న అటవీ సంపద, ఖనిజ వనరులు, ఎకో టూరిజం అవకాశాలు, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు విమానాశ్రయం మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు విద్యా, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారంః

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, అనుమతుల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన భద్రాద్రి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# చిరుజల్లు కురిసింది హరివిల్లు విరిసింది



మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు మంథని జూనియర్ కాలేజ్ మైదానంలో ఈవినింగ్ వాకింగ్ చేస్తుండగా ఆకాశంలో ఇంద్రధనస్సు ఆవిష్కృతమైంది. ఈ రమణీయ దృశ్యాన్ని "ప్రజావాణి" కెమెరా క్లిక్ మనిపించింది. మంథని నియోజక వర్గం రిపోర్టర్ అజయ్

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములోహుండీ లెక్కింపు






**జమ్మికుంట జూన్ 23 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట గ్రామం మండలంలోనిశ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానము ఇల్లందకుంట యొక్క హుండీలను దేవాదాయ శాఖ అధికారుల అధ్వర్యంలో భక్తుల సమక్షములో తేది: 25/06/2026 గురువారం రోజున ఉ. 10-00 గంIIలకు విప్పి, ఆదాయం లెక్కించుటకు నిర్ణయిం చనైనదికావున హుండీల లెక్కింపు నందు ఆసక్తి గల భక్తులు ఎవరైనను తేది 25/06/2026 గురువారం రోజున ఉదయం 10-00గం ల లోపు డ్రెస్ కోడ్ (లుంగీ బనియన్) తో హాజరుకాగలరని కోరుచున్నాముభవదీయుడు కార్య నిర్వాహణాధికారి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానముదీని ప్రతులుసదరు గ్రామ దేవాలయ ప్రధాన దేవస్థాన కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించనైనదిప్రాంతీయ సంయుక్త కమిషనర్ దేవాదాయ దర్మాదాయ శాఖ మల్టిజోన్-18 హైదరాబాదు తెలంగాణ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనదిఉప కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనదిసహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనదితహశీల్దార్ ఇల్లందకుంట మండలం వారికి తగు సమాచార నిమిత్తం కార్యాలయ నోటీస్ బోర్డుపై అంటించుటకు సమర్పించనైనదిఎం.సి.డి.వో ఇల్లందకుంట మండలం వారికి తగు సమాచార నిమిత్తం కార్యాలయ నోటీస్ బోర్డుపై అంటించుటకు సమర్పించనైనదిఇల్లందకుంట గ్రామ పంచాయితీ కార్యాలయము వారికి తగు సమాచార నిమిత్తం కార్యాలయ నోటీస్ బోర్డుపై అంటించుటకు సమర్పించనైనదిసబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇల్లందకుంట వారికి తగు చర్య నిమిత్తం సమర్పించనైనదిమేనేజర్ ఎస్.బి.ఐ. ఇల్లందకుంట బ్రాంచ్ వారికి హుండీ లెక్కింపులో పాల్గొనుటకుసమర్పించనైనదిపాత్రికేయులు ఇల్లందకుంట మండలము కి తమతమ పత్రికల యందు ప్రెస్ నోట్ ద్వారా తెలియజేయగలదని కోరనైనదిసదరు దేవస్థాన కార్యాలయ ఫైలునకు జతపర్చనైనది దేవస్థాన అర్చక సిబ్బందికి తెలియజేయనైనది.

# విజయవంతంగా ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

● దేవులపల్లి యాదగిరి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 23:**మండలంలో అన్ని గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా ముగిశాయని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు.మంగళవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడారు. మండలంలో మొత్తం 6190 మంది రైతుల వద్ద 2,74,453 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. గత రబీ సీజన్ లో 1,94,161 క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేసినట్లు చెప్పారు.2,74,453 క్వింటాళ్ల వడ్లు సేకరించి పోయిన సారి కంటే 80,292 క్వింటాళ్ల వడ్లు ఎక్కువ సేకరించామని పేర్కొన్నారు. ఈ కొనుగోళ్లలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఆర్ఐ లింగం యాదవ్, ఏపీఎం శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యదర్శులు రాజిరెడ్డి, రాజేందర్, ఐకేపీ సిబ్బంది, మార్కెట్ కమిటీ సిబ్బంది, హమాలీ కార్మికుల సహకారంతో కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు వడ్లను కొనుగోలు చేసి తక్షణమే రైతులకు డబ్బులు చెల్లించిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

## రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజావాణి శాయంపేట**మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులు సన్న వడ్ల బోనస్‌కు అర్హత కలిగిన 8 రకాల వరి విత్తనాలను సాగు చేయాలని సూచించారు. అలాగే మొక్కజొన్న అధికంగా సాగు అవుతున్న నేపథ్యంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పత్తి, మిరప, కందులు, పెసలు వంటి వాణిజ్య పంటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని, త్వరలో రైతుబంధు సాయం కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం -- ప్రజల ప్రాణాలకు ముప్పు



**ప్రజావాణి, జన్నారం**ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తికాకముందే బిల్లులు చెల్లించారనే ఆరోపణలపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా వేయాల్సిన మట్టి పనులు ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సీసీ రోడ్డు పక్కన మట్టి లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అదుపుతప్పి పడిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికే కొంతమంది స్వల్ప గాయాలకు గురైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.పనులు పూర్తిగా ముగియకముందే అధికారులు బిల్లులు ఆమోదించడం చట్టబద్ధమేనా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. క్వాలిటీ కంట్రోల్ పరిశీలన లేకుండానే నిధులు విడుదల చేశారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా లైసెన్స్ లేని కాంట్రాక్టర్లతో పనులు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపిస్తున్నారు.ధర్మారం గ్రామం నుంచి కొండ గూడెం వరకు నిర్మించిన సీసీ రోడ్డు పక్కన మట్టి వేయకపోవడంతో వర్షాకాలంలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు పనుల నాణ్యత, బిల్లుల ఆమోద ప్రక్రియపై స్వతంత్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సీసీ రోడ్డు పనులు పూర్తికాకముందే బిల్లులు ఆమోదించిన అధికారులపై విచారణ జరిపి, నిర్లక్ష్యం నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే రోడ్డు పక్కన మట్టి పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ నేత వేముల రాజు

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న ఉద్యమకారుడు
- ఉద్యమకారుల ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే సాధ్యం: వేముల రాజు



**నర్సంపేట, జూన్ 23 ప్రజావాణి** :తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ మాజీ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వేముల రాజు మాట్లాడుతూ.. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమ తీవ్రతను గుర్తించి, ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్రం సిద్ధించిన తర్వాత గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల దీనస్థితిని చూసి చలించిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల నాడే ఉద్యమకారులకు అండగా ఉంటామని, వారికి ఆత్మగౌరవ జీవితాన్ని ప్రసాదిస్తామని హామీ ఇచ్చారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ అభివృద్ధి, ఉద్యమకారుల సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ నర్సంపేట నియోజకవర్గంలోని ఉద్యమకారులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరి, హస్తం పార్టీకి బాసటగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, మండల సీనియర్ నాయకులు బత్తినీ మల్లయ్య, మామిండ్ల ఐలయ్య, మాజీ ఎంపీటీసీ వైనల వీరస్వామి, స్థానిక వార్డు సభ్యుడు మాసంపల్లి అఖిల్, గాజు బిక్షపతి, బూస కుమారస్వామి, కోడూరు సిద్ధూ, మాసంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల తొలి మహిళా మండల విద్యాధికారి ఎన్.జీ.శివకుమారికి ఘన సన్మానం





**చిలుకూరు జూన్ 23(ప్రజావాణి)** :చిలుకూరు మండల ఎంఈఓ గా అధికారం చేపట్టిన ఎన్.జీ. శివకుమారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం ఉపాధ్యాయ బృందం, ఏపీసీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ సన్మానించి ,అభినందించారు. ఎంఈఓ శివకుమారి సారథ్యంలో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు మంచి విద్యను అందే విధంగా పర్యవేక్షణ చేయాలని, మండలంలోని అన్ని పాఠశాలలలో మంచి మార్కులతో విద్యార్థులు గొప్ప గొప్ప విజయాలు సాధించాలని పాఠశాల విజయాలే పిల్లల భవిష్యత్తుకు నాంది అవుతాయని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ. రామాంజలి దేవి, ఎస్.అరుంధతి, డి. వెంకట్ రెడ్డి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిరి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిరోధమే తెలంగాణ లక్ష్యం కావాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 23 ( ప్రజావాణి )**గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి డ్రగ్ నిరోధక కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో జవహర్ నగర్ లో ఆర్మీ డెంటల్ కాలేజ్ లోగల మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిశీలన విభాగ డాక్టర్ బి నయ్ షా మాట్లాడుతూ,మాదక ద్రవ్యాలకు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి మాదక ద్రవ్య రహిత తెలంగాణే మన లక్ష్యం డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం మనమందరం చేయి చేయి కలుపుదాం అన్నారు పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరగాలని సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ, భారతదేశాన్ని తీర్చిదిద్దాలని, దీని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు.మాదక ద్రవ్యాలకు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలన్నారు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా కలిసి పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుంది తెలియజేశారు. అదనపు డ్రగ్ రహిత పర్యవేక్షణ అధికారి రిషిబ్ తివారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రక్స్ రహిత నివారణకు, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు మరియు ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం.మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని, కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. యువత తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలంటే మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఏసిపి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజమంతా కలిసి పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుంది.ఈ సందర్భంగా ప్రజలు, యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి డ్రగ్ ఫ్రీ తెలంగాణ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.డ్రగ్ ఫ్రీ తెలంగాణే మన లక్ష్యం మనమందరం కలిసి ఆరోగ్యకరమైన, సురక్షితమైన తెలంగాణను నిర్మిద్దాం అన్నారు ఈ కార్యక్రమంలో యువత యువకులకు మాదకద్రవ్యాల నిరోధ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ హేమలత, జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదులు, నషాముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రామ్ మేనేజర్ జయంతి, పీహెచ్సీ డాక్టర్ హరిత, అల్వాల్ సిడిపిఓ స్వాతి, ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత యువకులు మరియు తల్లిదండ్రులు, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి..

- ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి... ఎస్పీ రోహిత్ రాజు
- పాల్వంచ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు










**పాల్వంచ/మన ప్రజావాణి (జూన్ 23):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ని బాలుర గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి రోహిత్ రాజు పాఠశాల విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి, అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారు, క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై, తమ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, వైజ్ఞానిక పరిజ్ఞానం పిల్లలకు అవసరమని, సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని, చదువుల్లో లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనానికై క్రీడలపై ఆసక్తి చూపాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు. అనంతరం సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ, అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని, చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. విద్యార్థినులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు. మహిళలకు, విద్యార్థినులకు రక్షణగా జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, అత్యవసర సమయాల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచనలు చేశారు. అనంతర రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. సుమారు 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్. సతీష్ కుమార్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీసు అధికారులు, పాఠశాల, కళాశాల, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి రైతువేదికలో ఖరీఫ్ సీజన్ విత్తనమేల

- రైతులు అప్రమత్తంగా ఉండాలి..
- రైతులు పామయిల్ పంట సాగుచేసి స్థిర ఆదాయం పొందాలి
- కలెక్టర్ గారిమా అగర్వాల్



**వీర్నపల్లి జూన్ 23 మన ప్రజావాణి:**వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖరీఫ్ సీజన్ విత్తనమేల కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏల్ ని నో ప్రభావం ఉన్నందున రైతాంగన్ని అప్రమత్తం చేసే క్రమంలో దిశా నిర్దేశం చేశారు. ఎన్నడూ లేని విధంగా ఎలినో ప్రభావం తెలంగాణపై ఎక్కువగా ఉండబోతుందని ఐఎండి హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో .రైతులు తక్కువ కాలపరిమితి గల పంటలను వేసుకోవాలని అందులో పప్పు దినుసులు నూనె గింజలు లేదా ప్రభుత్వం నిర్దేశించిన 5 రకాలైన సన్న వడ్లను తక్కువ కాలపరిమితి గలవి ఎంచుకోవాలని సూచించారు.కొందరు పామాయిల్ వేసుకున్న వారు ఇలాంటి ప్రభావాల నుంచి ఎదుర్కొనే అవకాశం ఏర్పడిందని అన్నారు.కాబట్టి వాతావరణంలో ఎల్ ని నో లాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందాని కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పామాయిల్ తోటల్లో డ్రిప్ సిస్టం ద్వారా తక్కువ నీరు ఎక్కువ లాభార్జన వచ్చే అవకాశం ఉంటుంది స్థిరమైన ఆదాయం కేవలం పామాయిల్ తోటలో ఉందని అందులోనే అంతర పంటలను సాగు చేసుకోవచ్చని అదేవిధంగా గొర్రె పిల్లల పెంపకం కోళ్ల పెంపకం లేదా పప్పు దినుసుల పంటలు నూనెగింజల పంటలు కూరగాయల పంటలు వేసుకొని అధిక లాభాలను ఆదించవచ్చని ఇందుకు ప్రభుత్వం సబ్సిడీ మీద మొక్కలను పంపిణీ చేస్తుందని ఈజీఎస్ లో మొక్కలు నాటుకోవచ్చని అదేవిధంగా డ్రిప్పు పరికరాలు సబ్సిడీపై వస్తున్నందున ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు ఏ విత్తనాలైనా రైతులు డీలర్ల వద్దనే కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాలన్నారు. రైతులు ముఖ్యంగా ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వడ్లను మాత్రమే సాగు చేసుకోవాలని లేదంటే దొడ్డు రకాల వడ్లకు బోనస్ వర్తించదన్నారు. కాబట్టి రైతులు తక్కువ డొనేషన్ గల సన్నరకలైన విత్తనాలను సాగు చేసి ప్రభుత్వం ఇచ్చే బోనస్ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాములు నాయక్, డీ ఎ వో అఫ్జల్ బేగం, ఎమ్మార్వో,ఎం పి ఓ బిరయ్య,హార్టికల్చర్ ఆఫీసర్, ఇన్చార్జి ఎం ఏ ఓ సందీప్, ఏఈఓ బన్నాజీ, మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంక్షేమమే ధ్యేయంగా

- పరకాల, నడికుడ రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా
- పరకాల ఎంఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి





**ప్రజావాణి పరకాల** నడికుడ మండలాల రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల స్టాళ్లను ఏర్పాటు చేసి,విత్తన మేళాను అత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ మేళాలో రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని మరియు అందుబాటులో ఉన్న నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకొని, ముందస్తు ప్రణాళికతో పంటలు వేసి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే బోనస్ కు అనుకూలమైన పంటలను వేస్తూ అధిక లాభాలను అధిక దిగుబడులను పొందాలని, సకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఆధునిక వసతులను కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభివందనాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారులు,మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫర్టిలేజర్ యజమానులు, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు చేర వేయాలి...

- స్పెషల్ సి.యస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ప్రత్యేక అధికారి బెనహర్ మహేష్ దత్ ఎక్కా





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 23** జిల్లాలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 99 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని స్పెషల్ సి.యస్ గవర్న మెంట్ ఆఫ్ తెలంగాణ ప్రత్యేక అధికారి బెనహర్ మహేష్ దత్ ఎక్కా తెలిపారు. బుధవారం రోజు జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లాలో నిర్వ హించిన వివిధ కార్య క్రమాల పై వివరాలను పొందుపరుస్తూ అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఫైల్ క్లియరెన్స్ , పారిశుద్యం , వైద్య ఆరోగ్య సేవలు , అరైవ్-అలెవ్ , వ్యవసాయం , విద్యా , సంక్షేమ , మహిళా వారోత్సవాలు , యువజన క్రీడా శాఖ , పశు సంవర్ధక శాఖ , అటవీ శాఖ , మత్య , కార్యక్రమాల వివరించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజక వర్గ , జిల్లా స్థాయిలో, వార్డులు , మున్సిపల్ పట్టణాల వారీగా నిర్వహించిన గ్రామ సభలు , ఇతర కార్యక్రమాల వివరాలను వివరించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అనేది ప్రారంభం మాత్రమే , ముగింపు కాదని అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో గ్రామాలలో , వార్డులలో వచ్చిన అన్ని ఫిర్యాదులను,సమస్యలను పరిశీలించుటకు తదుపరి కార్యాచరణ వెంటనే ప్రారంభించాలని , ముఖ్యం గా పోలీస్ శాఖ వాళ్ళు ప్రమాదాల నివారణకు , డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని , వైద్య ఆరోగ్యశాఖ ప్రజల ఆరోగ్యం కొరకు , బాలికల ఆరోగ్యం కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా విద్యార్థులు మరియు ఉద్యోగుల హాజరు నమోదు చేయాలని తెలియ జేయడం జరిగింది. జిల్లాలో యువజన , క్రీడల సంబంధించి ప్రతి క్రీడా ప్రాంగణంకు ఒక కోచ్ ను కేటాయించి కోచ్ ద్వారా క్రీడాకారులకు సూచనలు సలహాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలి. టూరిస్ట్ ప్రదేశాలలో ప్రజల అవసరాలకు సంబంధించి వసతులు , టాయిలెట్ సదుపాయాలు కల్పించాలి. సంప్రదాయ కళాజాతల ద్వారా ఆ ప్రదేశాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయాలన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ విద్యుత్తు సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ సంక్షేమానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలతో కూడిన డాష్ బోర్డులను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. వ్యవసాయ శాఖలో వస్తున్న నూతన వ్యవసాయ విధానాలను , సంప్రదాయ సేంద్రియ ఎరువుల వాడకం పెంపొందించే విధంగా రైతులకు సూచనలు ఇవ్వాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో మొబైల్ యాప్ ఫీల్డ్ ఇన్ఫెక్షన్ ద్వారా హాస్టల్లో పని తీరుపై సమగ్రమైన నివేదికలను ఎప్పటి కప్పుడు ఇవ్వాలని తెలియ జేశారు. మహిళా సంక్షేమా నికి సంబంధించి బ్యాంకు రుణాలు ఇతర సదు పాయాలు కల్పించాలని తెలియ జేశారు. ప్రతి నెల ఇలాంటి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో

- ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది
- వచ్చి 30 నెలలు పూర్తవుతున్న నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని
- రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్






**జమ్మికుంట జూన్ 23 (ప్రజావాణి)**ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తవుతున్న నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారుఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారురైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 15000వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 12000 మాత్రమే ఇస్తామని అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి 6000, రెండు ఎకరాల వవరకు,రైతుల అకౌంట్లో వేసి చేతులు దులుపుకున్నారన్నారు మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయ్యారన్నారుకౌలు భరోసా కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు బిఆర్ఎస్ హాయంలో రెండు పంటలకు కాదు మూడు పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రబీ సీజన్ పెట్టుబడి సాయం పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలనిఖరీఫ్ సీజన్ కు గాను ఒకే దఫా పెట్టుబడి సాయం రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం సేకరించిన మొక్కజొన్న డబ్బులను ఎందుకు రైతుల అకౌంట్లో జమ చేయడం లేదని ప్రశ్నించారు. కౌలు భరోసా కూలి భరోసా నిధులు వెంటనే అకౌంట్లో జమ చేయాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు సన్న వడ్ల బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో ఎప్పుడు జమ చేస్తారని ప్రశ్నించారుఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. యూరియా యాప్ ను రద్దుచేసి రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు ఉంచాలని డిమాండ్ చేశారు రైతుల పొట్ట గొట్టే రైతు డిస్కమును వెంటనే రద్దు చేయాలనిడిమాండ్. చేశారుకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారురైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై దశలవారీగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారురైతులకు కార్మికులకు యువజనులకు విద్యార్థులకు మహిళలకు అనేక వర్గాల ప్రజలకు ఎన్నికలకు ముందు 400కు పైగా హామీలు డిక్లరేషన్లు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారుప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నీటి మీది రాతలుగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారురాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ఎన్నికల హామీలు అమలు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ నాయకులు చేలుపూరి రాములు గుండేటి వాసుదేవ్ పిల్లి రవి వడ్లూరి కిషోర్ దండిగారి సతీష్ కన్నం సదానందం రావుల ఓదెలు దాసరి మొగిలి సురేష్ రాచపల్లి ఐలయ్య కట్ట స్వామి ఎల్లయ్య సంతోష్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండండి,...ఆరోగ్యన్ని కాపాడుకోండి,...

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- డ్రగ్స్ కు నో చెప్పండి,...
- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడండి,...
- పాల్వంచ సోషల్ వెల్ఫేర్ కళాశాల సి ఓ ఇ ప్రిన్సిపాల్...అన్వేష్ రాజు










**పాల్వంచ మండలం (ప్రజావాణి) జూన్ 23,...**డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, మాదకతవ్యాల వినియోగం ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ అన్నారు. మంగళవారం పాల్వంచలోని సి ఓ ఈ కళాశాల ప్రిన్సిపాల్ అన్వేష్ గారి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాలకు హాజరయ్యారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు యువకులు చెడు,వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ఆరోగ్యావంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం, చట్టరీత్య నేరమన్నారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. పిల్లల యొక్క క్రమశిక్షణను చూసి కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు.గంజాయి కొకెన్ హేరియన్ వంటి చెడు వ్యసనాలకు యువతదూరంగా ఉండాలి అన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే శిక్షలు కట్టిన తరంగా ఉంటాయన్నారు. విద్యార్థులు చదువు పట్ల మంచి ఆసక్తితో ఉండి,, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ మరియు కళాశాలసిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అన్వేష్ గారు, పాల్వంచ సీఐ, ఎస్ఐ మరియు కళాశాల బోధన , బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానంలోని క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 23(ప్రజావాణి)**భక్తుల సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలియజేశారు. రాబోవు యాభై సంవత్సరాల అవసరాలను దృష్టిలో వుంచుకొని ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లుగా వారు పేర్కొన్నారు. అధునాతన సదుపాయాలతో ఈ క్యూకాంప్లెక్సును నిర్మించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.కాగా ఈ రోజు దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ జి.వి.ఆర్. శేఖర్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి ఈ క్యూకాంప్లెక్సు నిర్మాణానికి స్థలపరిశీలన చేశారు. పరిపాలనా కార్యాలయ భవనం ముందు భాగం నుంచి దేవస్థానం వైద్యశాల వరకు గల ప్రదేశంలో ఈ క్యూ కాంప్లెక్సును నిర్మించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.అనంతరం నిర్మాణానికి సంబంధించిన అంచనాలను రూపొందించు విషయమై కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సు రూపురేఖలపై కూడా చర్చించారు. ఈ పరిశీలనలో కన్సల్టెన్సీ నిపుణులు శ్రీ కృష్ణన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.మురళీ బాలకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని అమ్మవారికి బంగారు హారం సమర్పణ





**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 23 (ప్రజావాణి)**ఈ రోజు (23.06.2026) శ్రీమతి వి. ప్రమీలమ్మ, నంద్యాల వారు కుటుంబ సభ్యులతో కలిసి బంగారు హారాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ హారం బరువు 30 గ్రాములు.అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా శ్రీమతి సావిత్రిలకు అందజేశారు.అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# చికిత్స కోసం రూ.1.50 లక్షల ఎల్ఓసీ అందజేత



**మంథని నియోజకవర్గం, జూన్ 23, ప్రజావాణి:** మంథని నియోజకవర్గం, ముత్తారం మండలం, పోతారం గ్రామానికి చెందిన నీలం రవళి (భర్త శ్రవణ్ కుమార్) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య సహాయం కోసం చేసిన విజ్ఞప్తికి స్పందించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆసుపత్రి సహాయకులు ఎల్ఓసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి చొరవతో సకాలంలో ఆర్థిక సహాయం అందడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లబెల్లిలో ఎరువుల దుకాణాల తనిఖీ





**నల్లబెల్లి, జూన్ 23 ప్రజావాణి :**మండల కేంద్రంలోని 'మన గ్రోమోర్' సెంటర్‌లో ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు అందుతున్న యూరియా పంపిణీ తీరును నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఎరువుల విక్రయాలను ఆయన పరిశీలించారు.యాప్ ద్వారా రైతులు యూరియా బస్తాలను ఎలా బుక్ చేసుకుంటున్నారు? ఒక్కో రైతుకు ఎన్ని బస్తాల చొప్పున కేటాయిస్తున్నారు? అనే వివరాలను అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం షాపు యాజమాన్యం రికార్డులను, స్టాక్‌ను సక్రమంగా నిర్వహిస్తోందా లేదా అని లబ్ధిదారుల ద్వారా ఆరా తీశారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, దుకాణ నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (AO) రజిత, వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) శివకుమార్, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన సర్పంచుల ఫోరమ్ కమిటీ



**చెన్నారావుపేట జూన్ 23 ప్రజావాణి** చెన్నారావుపేట మండల సర్పంచుల ఫోరమ్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫోరమ్ మండల అధ్యక్షుడు భూక్య మైబు సింగ్ రాథోడ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షుడు మైబు సింగ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ నాయకులు సిద్ధన రమేష్, మొగిలి వెంకట్‌రెడ్డి, కంది శ్వేతాకృష్ణ చైతన్య రెడ్డి, అమీరొద్దీన్, మైదాం రాకేష్, కుసుమ సతీష్, పురం అనిత, కనకమల్లు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డపాడులో రైతన్న వారోత్సవాల్లో దేశము నేత కిక్కర దిల్లీరావు




**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాలనుసరించి బొడ్డపాడు సచివాలయంలో రైతన్న మీ కోసం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలాస తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు, పలాస బొడ్డు దుష్యంత్, టీడీపీ నాయకులు సార జోగారావు, గ్రామ పెద్దలు బొడ్డు సింహాద్రి, బత్తిని కృష్ణమూర్తి, నాయుడు మోహన్ రావు,తామాడ ధర్మారావు, బైనపల్లి లోకనాథం,రాజాం జానకిరావు,ఎరుమాకు వాసుదేవ్, బొడ్డు యుగంధర్ అలాగే వ్యవసాయ అధికారులు ఏవో పోలారావు , హెచ్ ఓ శంకర్ దాస్ స్థానిక సచివాలయ హార్టీకల్చర్ అధికారిణి ఏ లోలాక్షి, గణప శ్రీదేవి గార్లు తదితరులు పాల్గొన్నారు..

## రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోంది: బీఆర్ఎస్



**చెన్నారావుపేట జూన్ 23 ప్రజావాణి** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను సకాలంలో జమ చేయకుండా అన్నదాతలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు మూడు రమేష్ నాయక్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమాతో రైతులు రాజుల్లా బతికారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఎకరాకు ?15,000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వానాకాలం సాగు పనులు మొదలైనా రైతుబంధు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్(అగ్ని వీర్) కు ఎంపికైన పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బోనెల కార్తీక్‌కు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలాసలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బోనెల కార్తీక్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (అగ్నివీర్) ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులోనే దేశ రక్షణకు సంబంధించిన ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, కృషి మరియు పట్టుదలతో ముందుకు సాగితే విజయాలను అందుకోవచ్చని తెలిపారు. బోనెల కార్తీక్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. దేశానికి సేవ చేయడంతో పాటు తన కుటుంబానికి గౌరవం తీసుకురావడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల తరఫున విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీ పి. వెంకటరమణ , సైన్స్ విభాగాధిపతి ఎన్. శ్రీనివాస్ పట్నాయక్ , లైబ్రేరియన్ శ్రీ బి నరసింహులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంగిచెర్లలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

- నివాళులర్పించిన బిజెపి నేతలు




**మేడిపల్లి జూన్ 23 (మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్(నేటి భారతీయ జనతా పార్టీ) వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. 'ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్ నహీ చలేంగే' (ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండవు) అని నినదించి, జమ్మూ కాశ్మీర్ ను భారత్‌లో పూర్తి స్థాయిలో విలీనం చేయాలని తన ప్రాణాన్ని త్యాగం చేసిన ఆయన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్, ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్, రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్, ఉపాధ్యక్షులు గండిపల్లి రాజు , సెక్రటరీ విజయ రెడ్డి, కాలనీ వాసులు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సాక్షిగా....



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని మండలంలోని బెల్టు షాపులకు వ్యతిరేకంగా మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సాక్షిగా దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావులు దుబ్బ పల్లి గ్రామం లో ని బెల్ట్ షాపు లు మూసివేయడం తో చాలా గ్రామాలలో సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నారు గ్రామాలలో బెల్ట్ షాపుల కారణంగా ఎన్నో కాపురాలు కూలిపోవడానికి కారణం అవుతున్నాయని గ్రామాల్లోని మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెల్ట్ షాపులు మూసివేయడంతో గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని అంటున్నారు ఏదేమైనా దుబ్బపల్లి సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావులను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో బెల్ట్ షాపులు మోసివేయడం చాలా మంచిదని ప్రజలు అంటున్నారు నన్ను ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని బెల్ట్ షాపులు మహిళలు ముందుకు వచ్చి మూసి వేయడం చాలా సంతోషమని అంటున్నారు మాకు సహకరించిన మంథని ఎక్సైజ్ శాఖకు మంథని పోలీస్ శాఖకు సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావులు ధన్యవాదాలు తెలియజేశారు

# ఖమ్మం రెవిన్యూ డివిజన్లో చనిపోయిన కుటుంబాలకు దక్కని ఊరట...?

- రెండేళ్లు దాటిన మరణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వని ఖమ్మం ఆర్డీవో
- లబోదిబో మంటున్న 15 మండలాల బాధిత కుటుంబాలు
- ఇట్లైతే కుటుంబాలకు వాటాలు దక్కేదిఎన్నాళ్లకు
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం






తెలంగాణ ప్రభుత్వం

తహశీల్దార్ వారి కార్యాలయం:: నేలకొండపల్లి

ఆర్.సి.నెం.బి/ 118 /2026 | తేది 08.06.2026.

**ధృవీకరణ పత్రం**

శ్రీ యడవెల్లి చందర్ రావు తండ్రి: నాగేశ్వరరావు నివాసం: చెరువుమాధారం అను వారు వారి తల్లి గారైన శ్రీమతి యడవెల్లి శైలక్ష్మి భర్త: నాగేశ్వరరావు గారి మరణ ధృవీకరణ పత్రం కొరకు మీ సేవ నెం. LRBDO2260257365 5 ద్వారా దరఖాస్తు చేసి ఉన్నారు.

ఇట్టి విషయమై, గ్రామ పంచాయతీ కార్యదర్శి – చెరువుమాధారం గారు జారీ చేసిన నాన్ అవైలబిలిటి సర్టిఫికెట్ ప్రకారం, గ్రామ పాలన అధికారి చెరువుమాధారం మరియు మండల గిర్దావర్ II గారి స్థానిక విచారణ నివేదిక, మరణించిన వారి కుటుంబ సభ్యుల అందరి వాంగ్మూలం ప్రకారం శ్రీమతి యడవెల్లి శైలక్ష్మి అను వారు 2024 వ సంవత్సరంలో మరణించినారు అని ధృవీకరించనైనది.

GOVERNMENT OF TELANGANA NELAKONDAPALLI Khammam Dt. TAHSILDAR

08/6/26

TAHSILDAR
Nelakondapalli, Khammam (Dist.)
నేలకొండపల్లి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం రెవెన్యూ డివిజన్లో 15 మండలాలలో గడిచిన రెండు సంవత్సరాలు కాలంలో అనేక వందలాదిమంది వివిధ కారణాల వలన మరణించినట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్న వేళ. మరణించిన కుటుంబ సభ్యులకు ఖమ్మం రెవిన్యూ డివిజన్ కార్యాలయం చుక్కలు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా మరణించిన కుటుంబాలు ఉన్న కొద్దిపాటి భూములు ఆస్తులు పంపిణీ చేసుకునేందుకు రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం ఆయా మండల కేంద్రాలు గ్రామపంచాయతీలలో తీసుకోవటం వలన కొన్ని సాంకేతిక పరిస్థితులు తలనొప్పులు ఉన్నట్లు ఆయా పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా ఒక సంవత్సరం లోపు ఆయా గ్రామపంచాయతీలలో మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకోని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇతర లబ్ధి ఆయా కుటుంబాలు పొందేవని రెండు సంవత్సరాలు పూర్తయిన కుటుంబాలకు మరణ ధ్రువీకరణ పత్రం ఆన్లైన్ ద్వారా ఉండాలంటే కచ్చితంగా ఆయా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆమోదముద్ర ఉండాలని ప్రభుత్వ నిబంధనలు స్పష్టం చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఖమ్మం రెవెన్యూ డివిజన్ పరిధిలో 15 మండలాలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా మృతి చెందిన వ్యక్తుల వారసుల కుటుంబాలకు మరణ ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉండటం అవి రెండేళ్లు దాటిన నేపథ్యంలో డివిజన్ వ్యాప్తంగా వందల సంఖ్యలో దరఖాస్తులు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఆయా గ్రామ పంచాయతీలలో ఇల్లు ఆన్లైన్ చేయాలంటే (వారసులకుబదిలీ జరగాలంటే) కచ్చితంగా రెవిన్యూ డివిజనల్ అధికారి ఆమోద ముద్ర ఉండాలని ఖమ్మం రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు బాధిత కుటుంబాలకు స్పష్టం చేయడంతో నిత్యం ఖమ్మం ఆర్డీవో ఆమోద ముద్ర కోసం పడి కాపులు కాస్తున్నట్లు తెలిసింది. దీంతో బాధితులు దరఖాస్తు చేసుకునేందుకు కార్యాలయానికి చేరుకోగా సంబంధిత అధికారులు అనుమతులు ఇవ్వటం లేదంటూ తిప్పి పంపుతున్నట్లు తెలిసింది. గతంలో ఖమ్మం ఆర్డీవో గా పని చేసిన అధికారి ఇటువంటి ప్రక్రియను వేగవంతంగా నిర్వహించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించినట్లు కొందరు బాధితులు వ్యాఖ్యానిస్తున్నారు. మండల స్థాయిలో తహసీల్దార్ అందించిన మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ ఉన్నప్పటికీ కచ్చితంగా ఆర్డిఓ ప్రొసీడింగ్స్ ఉండాలంటూ అప్పుడే ఆన్లైన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించవచ్చని కొందరు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో ఆర్డిఓ అనుమతులు ఇచ్చినట్లు సమాచారం.కానీ నేడు ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి తీరు వలన రెండేళ్ల క్రితం మరణించిన కొన్ని కుటుంబాలకు మరణ ధ్రువీకరణ పత్రం అందటం లేదని ప్రధానంగా మండల గ్రామస్థాయి ధ్రువీకరణ సరిపోతుంది అంటూ ఖమ్మం రెవిన్యూ డివిజనల్ కార్యాలయం అధికారులు స్పష్టం చేయడంతో బాధిత కుటుంబాలు గగ్గోలు పెడుతున్నాయి ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి ఖమ్మం రెవిన్యూ డివిజన్లో ఉన్న బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని పలువురు బాధితులు ప్రజాసంఘాల కార్యకర్తలు కోరుతున్నారు.

# నీరు లేక జీవనం లేదు.. వేంటనే పరిష్కరించాలి

- తాగునీరు లేక అల్లాడుతున్న బోడుప్పల్ ప్రజలు
- జలమండలి కార్యాలయం ముందు బోడుప్పల్ ఫెడరేషన్ 'మహాధర్నా'
- ద్వారకానగర్ కాలనీ ఫేస్-2 ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో ర్యాలీ
- మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే జలమండలిని దిగ్బంధిస్తాం
- బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు






**మేడిపల్లి జూన్ 23 ( మన ప్రజావాణి)** బోడుప్పల్ లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ నిరసన చేపట్టారు.తాగునీటి కోసం ప్రజలుఅల్లాడుతున్నారు. మండుటెండలకు బోరుబావులు ఎండిపోవడం,మున్సిపల్ వాటర్ సరిగా రాకపోవడంతో గుక్కడు నీళ్ల కోసం ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో బోడుప్పల్ ప్రజల కష్టా,నష్టాలలో నేనున్నానంటూ మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు ఆధ్వర్యంలో చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీ పేస్-2 అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు బోడుప్పల్ ఫెడరేషన్,ద్వారకా నగర్ కాలనీ అసోసియేషన్ సంయుక్తంగా ద్వారకా నగర్ హనుమాన్ టెంపుల్ నుండి చెంగిచెర్ల లోని జలమండలి కార్యాలయం వరకు కాలనీవాసులు కాలి బిందెలతో నిరసన ర్యాలీ నిర్వహిస్తూ జలమండలి కార్యాలయం ముందు బైఠాయించి మహా ధర్నా నిర్వహించారు.దినం విడిచి దినం సరిపడా మంచినీరు అధిక ప్రెజర్ తో వదలాలని, జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు మాట్లాడుతూ ప్రజలకు మంచినీరే ప్రాణాధారమని,అలాంటి మంచినీరు లేక గత కొంతకాలంగా బోడుప్పల్ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని,తక్షణమే అధికారులు స్పందించి దినం క్రమం తప్పకుండా మంచినీరు అందించాలని, లేనిపక్షంలో జలమండలి కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సానుకూలంగా స్పందించిన జలమండలి అధికారులు పైపు లీకేజీల కారణంగా నేటి సరఫరా ఆలస్యమవుతుందని,3,4 రోజులకు ఒకసారి ఒక గంట సేపు తప్పకుండా మంచినీరు అందిస్తామని స్పష్టమైన హామీ ఇస్తూ, అక్రమ మోటార్లను,అక్రమ నల్ల కలెక్షన్లను తొలగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్త, రామకృష్ణారెడ్డి, రాజేష్, చిలక భాస్కర్, ఫెడరేషన్ సభ్యులు, ద్వారకా నగర్ కాలనీ ఫేస్- 2 అధ్యక్షుడుపడిగల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ రాజేష్ గౌడ్, కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, అడ్వైజర్స్,జాయింట్ సెక్రెటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు,కల్చరల్ సెక్రటరీలు,ఎగ్జిక్యూటివ్ సభ్యులు కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో భక్తులకి సౌకర్యాలు కల్పించాలని అవినీతి అక్రమాలపై చర్యలు చేపట్టాలని అఖిల భారత హిందూ ఫెడరేషన్?



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 23 ( ప్రజావాణి )** శ్రీశైల దేవస్థానంలో హిందూ భక్తులకు అనేక అసౌకర్యాలు కలుగుతున్నాయని, అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని "అఖిల భారత హిందూ ఫెడరేషన్" శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీ. పోతు గుంట రమేష్ నాయుడు గారిని కలిసి పూర్తి వివరాలు వివరించి సమస్యలను పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. వివరాలు ఈ క్రింది విధంగా, శ్రీశైలం పరివార ప్రాంతాలైన శ్రీశైలం, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ వాసులకు తిరుమల తరహాలో నెలకు ఒకసారి ఉచితంగా స్పష్ట దర్శనం కల్పించాలని కోరడం జరిగింది, శ్రీశైల దేవస్థానంలో అన్యమతస్తులు ప్రోటోకాల్ పేరుతో శ్రీశైలానికి వచ్చిన భక్తులకు దర్శనాలు చేపిస్తామని, దేవస్థానం స్పర్శ దర్శనం టికెట్లు ఇతరత్ర సేవా టికెట్లను 100% అధిక ధరలకు అమ్ముతున్నారని, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, శ్రీశైల దేవస్థానం లోని లలితాంబికా కాంప్లెక్స్ ఇతర వ్యాపార సముదాయాలకు కాల పరిమితి పూర్తి అయిన వాటికి "బహిరంగ వేలం" జరపాలని, అంతేకాకుండా ఆన్లైన్ లో కూడా వ్యాపార దుకాణాలను హిందువులందరికీ అవకాశం కల్పిస్తూ దేవస్థానమునకు ఆదాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా శ్రీశైలం దేవస్థానంలో పి.ఆర్.ఓ. ఆఫీస్ నందు కొన్ని షాపులకు అనుమతులు లేకుండా రేకులు సెట్లు నిర్మించుకున్నారని, ఫిర్యాదుల మేరకు వాటికి నోటీసులు దేవస్థానం వారు ఇచ్చిన కూడా, వారు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ సొమ్ము చేసుకుంటూ, దేవస్థానం ఆదాయానికి నష్టం వాటిల్లే విధంగా ఉన్నాడని, అట్టివాటిపై తగు చర్యలు తీసుకోవాలని, శ్రీశైలం దేవస్థానంలో అనేకమంది ప్రోటోకాలని పేర్లు చెప్పుకుంటూ టికెట్లు లేకుండా దర్శనాలు చేపిస్తున్నారని, ఒకొక్క స్పర్శ దర్శనానికి సుమారు 1500 నుండి 2000 రూపాయల దాకా వసూలు చేస్తున్నారని, అనేకమంది ఆరోపిస్తున్నారని మరియు దేవస్థానం కాటేజీలు కూడా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రసీదులు లేకుండా ఇస్తారాజ్యంగా భక్తులకు ఇస్తూ వారి నుండి వ్యక్తిగతంగా సోమ్ముచేసుకుంటున్నారని దీని వల్ల కూడా దేవస్థానానికి ఆదాయానికి నష్టం కలుగుతుందని మరియు శ్రీశైలం దేవస్థానంలో ఆర్జిత సేవా టికెట్లు ఆన్లైన్ లో ఎన్ని ఉంచుతున్నారు, ప్రోటోకాలు పేరుతో ఎన్ని ఉంచుతున్నారు, ప్రోటోకాల్ పేరుతో ఏ ఏ వ్యక్తికి ఎన్నెన్ని టికెట్లు ఇస్తున్నారు, పూర్తి విచారణ జరపాలని ఆన్లైన్లో ఆర్థిత సేవ టికెట్లు కేవలం 20% మాత్రమే ఉంచుతూ, 80% ప్రోటోకాల్ పేరుతో రకరకాల వ్యక్తులు తీసుకెళుతున్నారని అనేక మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తగు చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా గత 50 సంవత్సరాల క్రితం శ్రీశైల దేవస్థానంలో నిర్మించుకున్న ఇండ్ల స్థలాలను 2024 సంవత్సరం తర్వాత ఎన్ని తొలగించారు, తొలగించిన వారికి ఎంతమందికి ఇల్లు ఇచ్చారు, అంతేకాకుండా తొలగించిన దానికన్నా అధికంగా ఇండ్ల స్థలాలు కేటాయించారని, దేవస్థానానికి అనేక విధాలుగా నష్టపరుస్తున్నారని, వాటిపైన కూడా అధికారులు విచారణ చేయాలని కోరడం జరిగింది. అంతేకాకుండా శ్రీశైలంనకు సమీపంలో ఉన్న ఇష్టకామేశ్వరి దేవాలయమునకు అటవీ శాఖ సిబ్బంది వారు జీవుల ద్వారా దర్శనాలు చేపిస్తున్నారు, సదరు టికెట్లు అటవీ ప్రాంతంలోని శిఖరేశ్వరం దగ్గరకి వెళ్లి తీసుకోవాలని, తద్వారా భక్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సదరు ఇష్టకామేశ్వరి దర్శనం టికెట్లను శ్రీశైల దేవస్థానం పరిధిలో ఉన్న అటవీ శాఖకు సంబంధించిన బంగ్లా నందు టికెట్లను ఇచ్చే విధంగా మరియు అక్కడినుండి భక్తులను దేవాలయమునకు తీసుకువెళ్లి, తీసుకొని రావాలని వాటికి కూడా తగు చర్యలు తీసుకోవాలని, శ్రీశైలం ఉద్యోగులకు శ్రీశైలం ప్రాజెక్టు కాలని నందు నివాస గృహాలు దేవస్థానంవారు నిర్మించాలని, అవన్నీ నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని కూడా సద్వినియోగం చేయాలని ఉద్యోగస్తులకు లేదా, భక్తులకు ఇచ్చే విధంగానైనా సద్వినియోగం చేసి దేవస్థానం నిర్మించిన గృహాలకు నష్టం కలగకుండా చూడాలని కోరడమైనది. భక్తులకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలను దృష్టిలో ఉంచుకుని చైర్మన్ గారిని తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో హిందూ సంఘాలతో పోరాటం చేయవలసి వస్తుందని కోరడమైనది. శ్రీశైల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గారు కూడా భక్తులు అసౌకర్యం కలగకుండా, సరైన సౌకర్యాలు కల్పిస్తామని వాటిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపినారు. శ్రీశైల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గారితో మాట్లాడిన వారిలో అధ్యక్షులు ఆరెపాటి కాశయ్య మరియు ఉపాధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇసుక కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన ఫలితాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని, ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కోవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్ల సవరణ చర్యల వల్లమరణాల సంఖ్యలో వచ్చిన తగ్గుదలను గత ఏడాది గణాంకాలతో పోల్చి చూపించాలని, ప్రమాదాల తగ్గుదల స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని, నిరుపేదలు, అనాథలు, ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. మంచి విద్య పిల్లలకు జీవితాంతం ఉపయోగపడే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీజీఎంఐడీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, ఖమ్మంజిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని



సూచించారు. ప్రతి నియోజక వర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎంఐడీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అన్ని శాఖలు తమ అవసరమైన ఇసుక ప్రతిపాదనలు పంపాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫొటోలను పొందుపరచాలని సూచించారు. బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో ప్రారంభమైన పనులకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా బుక్‌లెట్‌లో చేర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యాచరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటివరకు అద్భుతంగా పనిచేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి



సారించామని తెలిపారు. "ప్రతి ప్రసవం సురక్షితం" కార్యక్రమం ద్వారా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు, రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 53 మంది అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 610 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే విద్యా వారోత్సవాలు, యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాట్లు పారదర్శకంగా చేపట్టాలి

- **నిబంధనలు పాటించాలని డి ఈ ఓ కు వినతి పత్రం అందజేసిన టీఆర్టీఎఫ్.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి :**ఉపాధ్యాయుల సర్దుబాటులో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ కోరారు. జిల్లా విద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....., గత విద్యా సంవత్సరంలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలు పూర్తిగా అమలు కాకపోవడం వల్ల పలువురు ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈసారి నార్మ్స్ ప్రకారం మొదట స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో, అనంతరం మండల స్థాయిలో, ప్రక్క మండలాల్లో, చివరిగా జిల్లా స్థాయిలో మాత్రమే సర్దుబాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇతర మండలాలకు సర్దుబాటు అయిన ఉపాధ్యాయులను వారి స్వంత మండలాలకు లేదా సమీప ప్రాంతాలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల విధుల పెండింగ్



బిల్లులు, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని, అలాగే



ఇంక్రిమెంట్లు, పీఆర్సీ, జీపీఎఫ్, సీపీఎస్/ఎన్‌పీఎస్ తదితర సేవా సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గోలి రాధాకిషన్, ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 23 (ప్రజావాణి)**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.06.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామి వారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చన లను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్..



**నస్రుల్లాబాద్ జూన్ 23 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మంగళవారం పోలీసులు బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా గుడిసెల నరసింహులు కూడా మాట్లాడుతూ యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలని ధర్నా రాస్తారోకో, పాత విధానమే వెంటనే అమలు చేయాలని. ఉన్నారు అక్రమంగా అరెస్టులను నిలిపివేయాలని ప్రభుత్వంకు డిమాండ్ చేస్తూ తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్ ఎండి అఫ్రోజ్, టేకుల సాయిలు పాల్గొన్నారు.

# ఎండలో వడ్ల పట్టు మిషన్..... రైతుల ఆందోళన



**బెజ్జంకి,జూన్ 23(ప్రజావాణి ):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పట్టేందుకు తీసుకొచ్చిన వడ్లు పట్టు మిషన్లు ఎండలోనే ఉంచడంతో పాడయ్యే అవకాశం ఎక్కువగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా మిషన్ దెబ్బతినే అవకాశం ఉందని, మిషన్ ఎండలో ఉంటే, మళ్లీ కొనుగోలు కేంద్రాలలో వడ్లు స్టార్ట్ ఐతే ఇబ్బందులు ఏర్పడి కొనుగోలు ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి మిషన్‌ను ఎండ తగలకుండా మార్కెట్ యార్డ్ లేక షెడ్ లేదా నీడ ఉన్న ప్రదేశంలో ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఎం జె పి బాలుర పాఠశాలలో అవగాహన సదస్సు





**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని ఎం జె పి స్కూల్ లో నిర్వహించిన సదస్సులో శాయంపేట సిఐ సుధాకర్ రెడ్డి మరియు ఎస్ఐ పరమేశ్వర్ తన సిబ్బందితో కలిసి రెండవ రోజు యాంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, యాంటీ డ్రగ్ సోల్జర్స్ సెల్ఫీ క్యాంపెనింగ్ మరియు సంతకాల సేకరణ నిర్వహించినారు. డ్రాయింగ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం జె పి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి -- జన్నారం మండలంలో రాత్రి పెట్రోలింగ్ పెంచాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**జన్నారం మండల ప్రజావాణి ప్రతినిధి:**జన్నారం మండలంలోని ధర్మారం, కలమడుగు, మురమడుగు మరియు పరిసర గ్రామాల ప్రజలు రాత్రి సమయంలో పోలీసు పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జన్నారం నుండి కలమడుగు, ధర్మారం, మురమడుగు ప్రాంతాల్లో రాత్రివేళ పోలీసు పర్యవేక్షణ లేకపోవడం వల్ల మందుబాబులు రహదారులపై మద్యం సేవించి సీసాలు, వ్యర్థాలను రోడ్లపై పడేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసు పెట్రోలింగ్ లేకపోవడం వల్ల దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి సంఘటనలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చెన్నారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో రాత్రి సమయంలో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు ఫోన్ చేసినప్పుడు వెంటనే స్పందించాలని, ఫోన్ కాల్స్‌కు సమయానికి స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన విచారణ చేసి పరిష్కరించాలని కోరుతున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులు జన్నారం పోలీస్ స్టేషన్‌ను తరచూ సందర్శించి రికార్డులు, పెండింగ్ కేసులు మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని తనిఖీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ పెరిగితే పోలీసు వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాత్రి పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని జన్నారం మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నేలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రాయపూడి రామారావు



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూన్ 23:**నేలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఆర్యవైశ్యుడు రాయపూడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నేలకొండపల్లి పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ అవకాశం కల్పించిన సర్పంచులకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూ రు దయాకర్ రెడ్డి మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూస సీతారాములు కి, మరియు మండల జిల్లా నాయకులకు నేలకొండపల్లి పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం తరఫున ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగు బండి శ్రీనివాసరావు, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి,వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం , మాజీ వర్తక సంఘ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యుల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు వేయవద్దని తహసిల్దార్ కు సిఐటియు విజ్ఞప్తి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 23:** గరిడేపల్లి మండల తహసిల్దార్ నలబోలు స్రవంతి కి అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు వేయవద్దని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లకు బూత్ లెవెల్ సర్ డ్యూటీలు కేటాయించటం వల్ల గర్భిణీల రక్షణ పౌష్టికాహారం వంటి ప్రధాన బాధ్యతలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని యాకూబ్ తెలిపారు పిల్లలకు సేవలు చేయాల్సిన సమయంలో సర్వేలకు వెళ్లడం వల్ల గర్భిణీలకు అత్యవసర సేవలు చాలా ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మానసిక ఒత్తిడికి ఎదుర్కొంటున్నారని తెలిపారు ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యార్థులు స్కూలుకు పోతున్న సమయంలో అంగన్వాడీ సెంటర్లలో పిల్లలు లేకపోతే ప్రభుత్వం సెంటర్లని క్యాన్సల్ చేస్తామని పక్క చెబుతుందని అన్నారు అంగన్వాడి టీచర్లు సర్ డ్యూటీలకు వెళ్లే సమయంలో ప్రభుత్వ పాఠశాలలో వాళ్లు అంగన్వాడి స్కూల్ పిల్లలని స్కూలుకు తీసుకుపోతున్నారని అన్నారు దీనివల్ల సెంటర్లలో పిల్లలు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లో రద్దు చేస్తుందని గుర్తు చేశారు అయినప్పటికీ ఎంతో కష్టపడి బిఎల్ఓ డ్యూటీలు చేస్తున్న అంగన్వాడీ టీచర్లపై స్థానిక నాయకులు కొంతమంది అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు మధ్యాహ్నం ఒంటి వంటవరకు సర్వేలు చేస్తున్నారని తెలిపారు స్కూల్ టైం లో సర్వే కి వెళ్లడం వల్ల గ్రామాల్లో ప్రజలు అంగన్వాడి టీచర్లు ఉండటం లేదని కంప్లైంట్ చేస్తున్నారని అన్నారు దీనినీ దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ టీచర్లకు వీలు గా డ్యూటీలు వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుందని సిఐటియు మండల కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది ఈ కార్యక్రమంలో దేవా ఆనంద్ నరసింహ సందీప్ బేబీ శ్రీను వెంకటరమణ నాగమణి పాపయ్య నరసింహ వెంకన్న తులసి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు క్రికెట్ కిట్టు అందజేత.



**నస్రుల్లాబాద్ జూన్23 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో రాముల గుట్ట తాండ చిన్నారులకు గ్రామం చైతన్య పరి చేసినందుకు మంగళవారము సామాజిక సేవాకర్త ఎన్ఆర్ఐ కోనేరి శశాంక్ క్రికెట్ కిట్టు ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ సున్నం సాయిలు మాట్లాడుతూ పిల్లలు క్రీడలతో పాటు విద్యను రాణించాలన్నారు. క్రీడాలు మానసి కుల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ సున్నం సాయిలు. అలపాటి హరికృష్ణ, పెనుముల నవీన్, సతీష్, పెద్ది నాయక్, గోపి, చిన్నారులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సమస్యల సాధనకైనా చలో 25న హైదరాబాద్ పోస్టర్లు ఆవిష్కరణ.



**నసురుల్లాబాద్ జూన్ 23 (ప్రజావాణి)** దసరా మండల కేంద్రంలో ఈనెల 25వ తేదీన హైదరాబాద్లో జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కర్ణం భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచ్ లందరూ తప్పకుండా తరలివచ్చి ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని, తమ హక్కుల సాధనకై కదిలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఉప సర్పంచ్ల పురం ఇన్చార్జి మండలం ఉప సర్పంచులు కర్ణం భాస్కర్, చౌదరి, రామ్మోహన్, శివ దయల్, కాశీరాం, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- ప్రజల గడపకే సంక్షేమంప్రజల సేవే లక్ష్యం
- ప్రజల నమ్మకమే బలంప్రజల సేవే ధ్యేయంసంక్షేమమే లక్ష్యం





**జమ్మికుంట జూన్ 23 (ప్రజావాణి):**హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటఇల్లంతకుంట వీణవంక మండలాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ అవసరమైన సమయంలో ఆర్ధిక సహాయం వారి గడప వద్దకే చేర్చడం ద్వారా ప్రజా సేవ పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ప్రతి కుటుంబానికి భరోసాగా ప్రతి సమస్యకు అండగా నిలుస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు

# పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్.



**నస్రుల్లాబాద్ జూన్ 23 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల పరిధిలో నెమ్లి గ్రామంలో మంగళవారంర పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించినందుకు స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం పెంచాలని లక్షణంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ సర్పంచ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

# ముస్తాబాద్ రైతు వేదికలో విత్తన మేళా



**ప్రజావాణి, ప్రజావాణి :**ముస్తాబాద్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళాలో 30 మంది రైతులకు 100 శాతం సబ్సిడీపై కందుల (రెడ్‌గ్రామ్) మినీకిట్లను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి కె. అనూష మాట్లాడుతూ....నాణ్యమైన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేయ్యడం ద్వారా మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంటల నిర్వహణ, విత్తన శుద్ధి, ఎరువుల వినియోగంపై సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# తన వద్దకు రావడం లేదన్న కోపం.. మహిళపై కత్తిపోట్లతో హత్యాయత్నం.

**నేరేడుచర్ల, ప్రజావాణి జూన్ 23:**నేరేడుచర్ల పట్టణానికి చెందిన తాళ్ల కాశమ్మ (55), భర్త కోటేశ్వరరావు, అనే మహిళపై కత్తితో దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, నేరేడుచర్లకు చెందిన షేక్ సుభాన్‌తో కాశమ్మకు కొంతకాలంగా పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి మిర్యాలగూడలో అద్దె గదిలో నివాసం ఉంటున్నారు.అయితే కాశమ్మ ఆరోగ్యం బాగాలేకపోవడంతో గత రెండు నెలలుగా సుభాన్‌ను విడిచి నేరేడుచర్లలో తాను దత్తత తీసుకున్న కుమారుడి వద్ద నివసిస్తోంది.ఈ నేపథ్యంలో కాశమ్మ తన వద్దకు రావడం లేదనే ఆగ్రహంతో షేక్ సుభాన్ మంగళవారం (జూన్ 23) ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో కాశమ్మ ఇంటికి వెళ్లాడు.ఆ సమయంలో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాశమ్మపై కూరగాయలు కోసే కత్తితో కడుపు భాగంలో మూడు సార్లు పొడిచినట్లు సమాచారం. దీంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం కాగా, కుటుంబ సభ్యులు వెంటనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ప్రస్తుతం కాశమ్మ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో వైద్యులు డిశ్చార్జ్ చేసినట్లు తెలిసింది.

ఈ ఘటనపై నేరేడుచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవసరం

- **ప్రైవేటీకరణ విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలి: సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్**




**పటాన్‌చెరు, జూన్ 23 (ప్రజావాణి):** ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరులోని శ్రామిక్ భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో విక్రయిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కీలకమని పేర్కొన్నారు. వాటిని పరిరక్షించేందుకు విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు అనేక కార్మిక హక్కులు, చట్టపరమైన రక్షణలు లభిస్తున్నాయని చెప్పారు. కార్మికుల హక్కులను బలహీనపరచడానికే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు.సదస్సులో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. రాజయ్య, బీడీఎల్ యూనియన్ నాయకుడు యాదగిరి, బీహెచ్ఈఎల్ యూనియన్ నాయకుడు భాషా, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నాయకుడు మల్లేశం, బీఎస్ఎన్ఎల్ నాయకుడు రాజేశం తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, ప్రభాకర్, పెంటయ్య, నారాయణతో పాటు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీజిల్స్, రూబెల్లా, పోలియో నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి

**- డీఎంహెచ్‌వో డా. ఎస్.డి. రామ్‌కుమార్**



**హనుమకొండ, జూన్ 23**

మీజిల్స్, రూబెల్ల పోలియో వ్యాధుల నియంత్రణలో భాగంగా పిల్లల్లో జ్వరంతో పాటు దద్దుర్లు కనిపించినా, లేదా శరీరంలోని ఏదైనా భాగం పాక్షికంగా బలహీనపడినట్లయితే వారి పూర్తి వివరాలను వెంటనే జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని హనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.డి. రామ్‌కుమార్ సూచించారు.మీజిల్స్-రూబెల్లా సర్వేలెన్స్ (నిఘా) కార్యక్రమంలో భాగంగా మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పిల్లల వైద్య నిపుణులు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రామ్‌కుమార్ మాట్లాడుతూ, పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మీజిల్స్, రూబెల్లా అనుమానిత కేసులు గుర్తించబడుతున్నాయని తెలిపారు. జ్వరం, దద్దుర్లతో బాధపడుతున్న పిల్లల సమాచారం అందిన వెంటనే నమూనాలు సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపిస్తామని చెప్పారు. పరీక్షల్లో పాజిటివ్‌గా తేలితే సంబంధిత ప్రాంతాల్లో తక్షణ నివారణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.15 సంవత్సరాల లోపు పిల్లల్లో శరీరంలోని ఏ భాగమైనా అకస్మాత్తుగా బలహీనపడినట్లు గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అటువంటి కేసుల నుంచి కూడా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. పిల్లలకు టీకాలు ఇచ్చిన అనంతరం ఏవైనా స్వల్ప ఆరోగ్య సమస్యలు తలెత్తినా వాటి వివరాలను ఆరోగ్యశాఖకు తెలియజేయాలని కోరారు.ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ వైద్యులు కూడా భాగస్వాములు కావాలని డీఎంహెచ్‌వో పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వంశీకృష్ణ, పిల్లల వైద్యుల సంఘం అధ్యక్షుడు డా. పి. రమేష్, కోశాధికారి డా. అన్వేషిని, డిప్యూటీ సివిల్ సర్జన్లు డా. రజిత, డా. మురళి, జీఎంహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. మానస నరహరి, ప్రోగ్రాం అధికారులు డా. జ్ఞానేశ్వర్, డా. శ్రీనివాస్, డా. రుబీనా, డీఈఎంఒ వి. అశోక్‌రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

**- పిల్లల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్లను వేగవంతం చేయాలి**

**- అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్**




**ములుగు, జూన్ 23**

జిల్లాలో ఆధార్ నమోదు, ఆధార్ అప్‌డేషన్, బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రతి అర్హుడికి ఆధార్ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన ఆయన, ఆధార్ సేవల పురోగతి, చిన్నారుల ఆధార్ నమోదు, విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ అంశాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో వ్యాక్సినేషన్ సమయంలోనే ఆధార్ నమోదు జరిగేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పోస్టల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అలాగే 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ నమోదు, వెరిఫికేషన్‌కు సంబంధించిన పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా ప్రవేశ పరీక్షలు, ఇతర ప్రభుత్వ సేవలను పొందడంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఆధార్ నమోదు, అప్‌డేట్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# అక్రమ ఇసుక వ్యాపారంపై టాస్క్‌ఫోర్స్ కఠిన చర్యలు



**జూన్ 23 । కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్న అక్రమ ఇసుక దందాను అరికట్టేందుకు రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో వరుస దాడులు నిర్వహిస్తూ ఇసుక మాఫియాకు గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.జిల్లాలో ముఖ్యంగా కొత్తపల్లి, జమ్మికుంట, మానకొండూరు, శాతవాహన నగర్, వీణవంక ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను గుర్తించి భారీగా స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండలంలో సుమారు 50 ట్రాక్టర్ల ఇసుక నిల్వలు, జమ్మికుంట పరిధిలో 150 ట్రాక్టర్లకు పైగా ఇసుక నిల్వలు, మానకొండూరు మండలంలో 56 ట్రాక్టర్ల లోడ్ ఇసుక, శాతవాహన నగర్ పరిధిలో మరో 30 ట్రాక్టర్ల లోడ్ ఇసుకను సీజ్ చేశారుఅక్రమంగా ఇసుక తరలింపుకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఇటీవల జిల్లాలో అక్రమ ఇసుక దందా విస్తరిస్తుండటంతో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వాగులు, వంకలు, నదీ పరివాహక ప్రాంతాల్లో రాత్రివేళల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించారు.టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అనుమానాస్పదంగా ఇసుక నిల్వలు, అక్రమ రవాణా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టే వరకు తనిఖీలు కొనసాగుతాయని టాస్క్‌ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. దీంతో అక్రమార్కుల్లో ఆందోళన నెలకొంది.

# చెరువుగా మారిన పోతారం ప్రధాన రహదారి

**- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**



**(ముత్తారం**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన స్వల్ప వర్షానికే ప్రధాన రహదారి నీటితో నిండిపోయి చెరువును తలపించింది. గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఈ పరిస్థితిని పరిశీలించిన మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "షాడో ముఖ్యమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గంలోనే రహదారుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు.గ్రామస్తుల కథనం ప్రకారం, సైడ్ డ్రైన్లపై అక్రమ నిర్మాణాలు, పూడిక తొలగించకపోవడం వల్లే వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉంటోంది. ఈ సమస్యపై గ్రామసభల్లో తీర్మానాలు చేసినప్పటికీ, గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని వారు ఆరోపించారు.వెంటనే అధికారులు స్పందించి రహదారిపై నిల్వ ఉన్న నీటిని తొలగించడం, సైడ్ డ్రైన్లపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేసి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయ మైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్ఠించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం.జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందార ంట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహి స్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# "పని భారం, ఒత్తిడి"తో అలసిపోతున్నారా? మీ ప్రాధాన్యతలను మార్చుకోమంటున్నారు నిపుణులు!



'రోజులో 17,18 గంటలు పనిచేసినా సంతృప్తి లేదు. ఇక పని భారం ఎక్కువవుతుంది. ఒత్తిడి తట్టుకోలేకున్నా, అవకాశాలు రావడం లేదు' అంటూ ఎన్ని సమస్యలు చెబుతుంటారు మహిళలు. ఇవన్నీ నిజమే కానీ, వీటికి ప్రధాన కారణం మాత్రం సరైన ప్రాధాన్యతల్ని పాటించకపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో మీరీ ప్రాధాన్యతల్ని పాటిస్తున్నారో లేదో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!టైం కేటాయించుకోకపోవడం : లేడికి లేచిందే పరుగు అన్నట్లు రోజులో తమకంటూ అరగంటైనా కేటాయించుకోవడానికి వెనకడుగు వేస్తారు. టైం లేదంటూ సరిపెట్టుకుంటారు. అందుకే చిన్నచిన్న అపజయాలకే కుంగిపోతుంటారు. 'నేనింత కష్టపడుతున్నా ఏం లాభం లేదంటూ' నిట్టూరుస్తుంటారు. దీనికి ప్రధాన కారణం ఆత్మసంతృప్తి లేకపోవడమే అంటున్నారు నిపుణులు. అందుకే, మీకంటూ అరగంటైనా కేటాయించుక ని, తర్వాత రోజుని మొదలుపెడితే ఏ సమస్యా ఉండదని చెబుతున్నారు.వయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!బాధ్యతలు తీసుకోకపోవడం : చాలామంది ఆడవాళ్లు ఎంత పనైనా చేస్తారు కానీ, నాయకత్వ బాధ్యతలు మాత్రం మాకొద్దు అంటుంటారు. మేం అందుకు అర్హులం కాదు, అదనపు ఒత్తిడి, సహకారం ఉండదు వంటి కారణాలు చెబుతారు. కానీ, అవకాశం వచ్చినప్పుడు బాధ్యతలు తీసుకోవడానికి వెనకాడకూడదని నిపుణులు చెబుతున్నారు. విజయం సాధించడానికి పరిమితుల్ని దాటి ప్రయత్నం చేయాలంటున్నారు.అంతటితో ఆగిపోవడం : 'నా దగ్గర చాలా డిగ్రీలు ఉన్నాయి. నా ఉద్యోగానికి ఎలాంటి ఢోకా లేదు' అంటూ జాబ్‌లో చేరిన కొన్నాళ్లకే కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపనను వదిలేస్తారు. దీనివల్ల తమ కెరీర్? గ్రోత్?లో వెనకబడిపోతుంటారు. ఈ క్రమంలో రంగమేదైనా నిత్య విద్యార్థిలా ఉండాలంటునా న్నరు నిపుణులు. కొత్త నైపుణ్యాలు, పుస్తకాలు, అనుభవాలు, శిక్షణలు అందిపుచ్చుకునేందుకు ప్రయత్నించాలని సూచిస్తున్నారు.వెనకడుగు వేయడం: ఎలాంటి నిర్ణయాలైనా తీసుకుంటారు. అవి ఏమాత్రం బెడిసి కొట్టినా తమని తాము నిందించుకుంటారు. కొంతమంది అయితే తమ నిర్ణయాల వల్ల ఎదుటి వాళ్లు ఎక్కడ బాధపడుతారని వెనకడుగు వేస్తుంటారు. అయితే, మీరు తీసుకునే ప్రతి నిర్ణయం అందరినీ సంతోషపెట్టలేదని తెలుసుకుని ముందడుగు వేయాలంటున్నారు నిపుణులు. మనం చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు వెళ్లే ధైర్యాన్ని కూడగట్టుకోవడమే విజయానికి తొలిమెట్టుని చెబుతున్నారు .అలాగే, సమతులాహారం, మానసిక ఆరోగ్యం, విశ్రాంతి, సరైన నిద్ర కూడా ఆరోగ్యకర జీవనంలో భాగమేనని మరచిపోకూడదు. రోజులో వీటి ప్రాధాన్యాన్ని తగ్గించకూడదు. డబ్బును సంపది ంచడమే కాదు, దాన్ని పొదపు - మదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం, భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందిం కోవడం కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు.ఈ క్రమంలో లక్ష్యాలు పెట్టుకుని, ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటూ ఉండాలి. చిన్న చిన్న విజయాల్ని కూడా ఆస్వాదిం డిప్రెషన్, అసంతృప్తులు మీ దరి చేరవట.

# స్కోడా కోడియాక్ RS వచ్చేస్తోంది- బుకింగ్‌లు ఎప్పటి నుంచంటే?




భారత మార్కెట్లోకి "స్కోడా కోడియాక్ =ూ" త్వరలో అడుగుపెట్టనుంది. అంతకంటే ముందు, ఈ పర్ఫార్మెన్స్ ౯ఖ౦ బుకింగ్‌లు జూన్ 22, 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. దేశంలో చెక్ కార్ల తయారీ సంస్థ నుంచి వస్తున్న తొలి =ూ-బ్యాడ్జ్ ౯ఖ౦ ఇదే కావడం విశేషం.మొదటి బ్యాచ్‌లో ఈ ౯ఖ౦కి చెందిన కేవలం 50 యూనిట్లను మాత్రమే మార్కెట్లోకి తీసుకురానున్నారు. స్కోడా కోడియాక్‌కు చెందిన ఈ పర్ఫార్మెన్స్-ఓరియెంటెడ్ వెర్షన్‌లో "స్కోడా ఆక్టేవియా =ూ"లో ఉండే 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌నే వాడనున్నారు. స్కోడా ఆక్టేవియా =ూ కూడా ఈ ఏడాది చివర్లో భారత్‌కు రెండో అలాట్‌మెంట్ కింద తిరిగి వస్తుందని భావిస్తున్నారు.స్కోడా కోడియాక్ =ూ డిజైన్: డిజైన్ పరంగా చూస్తే, కొత్త "కోడియాక్ =ూ" స్టాండర్డ్ మోడల్ కంటే విభిన్నంగా, మరింత అగ్రెసివ్ లుక్?లో ఉంటుంది. ఇందులో కొత్తగా డిజైన్ చేసిన బంపర్లు, గ్లాస్-బ్లాక్ ఎక్స్‌టీరియర్ యాక్సెంట్లు, =ూ-కోసం ప్రత్యేకంగా రూపొందించిన పెద్ద అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో ట్విన్-ఎగ్జాస్ట్ సెటప్ ఉపయోగించారు.స్కోడా కోడియాక్ =ూ ఇంజిన్: ఈ కారులో కంపెనీకి చెందిన సుపరిచితమైన 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే ఇంజిన్ "స్కోడా ఆక్టేవియా =ూ"లో కూడా ఉంటుంది. ఈ 4-సిలిండర్ ఇంజిన్ 261 ఎష్ట్రజూ పవర్, 400 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ప్రస్తుతం భారతదేశంలో అటర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే మ్ముడవుతున్న స్టాండర్డ్ స్కోడా కోడియాక్‌తో పోలిస్తే 60 ఎష్ట్రజూ అదనపు పవర్, 80 చీఎ అదనపు టార్క్‌ను అందిస్తుంది. ఈ కారులో 7-స్పీడ్ ఙూ+ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉపయోగించారు. ఇది నాలుగు చక్రాలకు పవర్?ను అందిస్తుంది. ఈ కారు 0 నుంచి 100 వేగాన్ని 6.3 సెకన్లలో అందుకుంటుందని, దీని టాప్ స్పీడ్ 231 ఎఎజూష్ట్ర అని స్కోడా ఆటో చెబుతోంది.

స్కోడా కోడియాక్ =ూ ధర: స్కోడా ఆటో ఇండియా ఇటీవలే తన అప్‌డేటెడ్ కోడియాక్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 46.99 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. మెరుగైన పనితీరును అందించే హార్డ్‌వేర్, =ూ-స్పెసిఫిక్ అప్‌డేట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, "స్కోడా కోడియాక్ =ూ"ను కేవలం ఒకే ఒక 'ఫుల్లీ లోడెడ్' (అన్ని ఫీచర్లతో కూడిన) వేరియంట్?గా విడుదల చేసే అవకాశం ఉంది. దీని ధర దాదాపు రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్)గా ఉండొచ్చు. కాగా, "ఆక్టేవియా =ూ"ను అక్టోబర్ 2025లో రూ. 49.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో విడుదల చేశారు.

# సచిన్ రికార్డుకు ఎసరు పెట్టిన జో రూట్

ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్ లో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. లండన్ నైట్‌క్లబ్ వివాదం వల్ల బెన్ స్టోక్స్ టీమ్‌కు దూరం అవ్వడంతో జో రూట్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. ఓవల్ మైదానంలో న్యూజిలాండ్‌తో జరిగిన సెండ్ టెస్ట్ మ్యాచ్ లో కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ రూట్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో 46, 77 రన్స్ స్కోర్ చేయడం ద్వారా టెస్ట్ క్రికెట్ హిస్టరీలోనే సచిన్ టెండూల్కర్ తర్వాత 14,000 రన్స్ మార్కును దాటిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ క్రియేట్ చేశాడు. దీంతో క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒకే ఒక ఇంట్రెస్టింగ్ డిస్కషన్ నడుస్తోంది. సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 15,921 రన్స్ ఆల్ టైమ్ రికార్డును జో రూట్ బ్రేక్ చేయగలడా, అసలు ఆ రేర్ మైలురాయిని ఎప్పుడు అందుకుంటాడు అనే క్వశ్చన్ హాట్ టాపిక్‌గా మారింది. సచిన్ టెండూల్కర్ 2013 లో రిటైర్ అయినప్పుడు అతని 15,921 రన్స్ రికార్డ్ ఎవరూ బ్రేక్ చేయలేరని అందరూ అనుకున్నారు. అలిస్టర్ కుక్, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్ లాంటి స్టార్స్ ట్రై చేసినా సచిన్ రికార్డుకు చాలా దూరంలోనే ఆగిపోయారు. ఒకప్పుడు ఈ రేసులో లేని జో రూట్, 2021 సంవత్సరం నుంచి తన ఆటతీరును కంప్లీట్‌గా మార్చేశాడు. 2021 లో అతను ఏకంగా 61 యావరేజ్‌తో 1,708 రన్స్ చేసి తన కెరీర్ లోనే బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఆ తర్వాత నుంచి రూట్ సెంచరీల కన్వర్షన్ రేట్ డబుల్ అయింది. కెరీర్ ఫస్ట్



ఫేజ్ లో ప్రతీ 6 మ్యాచులకు ఒక సెంచరీ కొట్టిన రూట్, లాస్ట్ ఐదేళ్లలో ప్రతీ 3.5 మ్యాచులకే ఒక సెంచరీ బాదుతున్నాడు. ఈ మైండ్ బ్లోయింగ్ కన్సిస్టెన్సీ వల్లే సచిన్ రికార్డును రూట్ బ్రేక్ చేయడం ఇంపాజిబుల్ కాదు, అది కేవలం టైమ్ ఫ్యాక్టర్ మాత్రమే అని అనలిస్టులు చెప్తున్నారు. ఓవల్ టెస్ట్ ముగిసేసరికి జో రూట్ కెరీర్ టోటల్ 14,075 రన్స్ కు చేరింది. సచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేయాలంటే రూట్ ఇంకా 1,846 రన్స్ చేయాల్సి ఉంటుంది. రూట్ ఉన్న ప్రెజెంట్ ఫామ్ ప్రకారం చూస్తే మరో 25 టెస్ట్ మ్యాచ్‌లు లేదా 42 ఇన్నింగ్స్ ఆడితే ఈ రన్స్ ఈజీగా వచ్చేస్తాయి. అయితే ఇంగ్లాండ్ రాబోయే క్రికెట్ షెడ్యూల్ మునుపటి కంటే కాస్త తక్కువగా ఉంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఆగస్టులో పాకిస్తాన్‌తో హోమ్ సిరీస్, ఆ తర్వాత సౌతాఫ్రికా టూర్ ఉన్నాయి. ఇక 2027 లో బంగ్లాదేశ్ సిరీస్, ఆస్ట్రేలియాతో 150వ యానివర్సరీ చారిత్రాత్మక టెస్ట్, ఆపై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ప్రెజెంట్ డబ్ల్యూటీసీ సైకిల్ ముగిసేసరికి రూట్ సచిన్ రికార్డును దాటడం కష్టమే కావచ్చు. ప్రస్తుత ప్రొజెక్ట్ ప్రకారం, జో రూట్ ఈ వరల్డ్ రికార్డును బ్రేక్ చేసే గోల్డెన్ ఛాన్స్ 2028 స్టార్టింగ్‌లో జరిగే ఇండియా టూర్ లో వచ్చే అవకాశం ఉంది. అప్పటికి రూట్ ఏజ్ 38 ఇయర్స్ కి చేరుకుంటుంది. సచిన్ టెండూల్కర్ తన లాస్ట్ టెస్ట్ మ్యాచ్ ఆడిన ముంబైలోని వాంఖెడే స్టేడియంలోనే జో రూట్ ఈ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేస్తే క్రికెట్ హిస్టరీలోనే అది ఒక బిగ్గెస్ట్ పోయెటిక్ మూమెంట్ అవుతుంది. వయసు పైబడుతున్నా రూట్ ఫిట్‌నెస్, డ్యూరబిలిటీ అద్భుతంగా ఉన్నాయి. ఒకప్పుడు ఇంపాజిబుల్ అనుకున్న సచిన్ రికార్డు పర్వతాన్ని జో రూట్ తన ప్రతీ ఇన్నింగ్స్ తో కరిగిస్తూ సంచలనం సృష్టిస్తున్నాడు.

# తీవ్ర భావోద్వేగానికి గురైన వైభవ్ సూర్యవంశీ



ఇండియా క్రికెట్ హిస్టరీలో సరికొత్త సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ కెరీర్ లో బిగ్గెస్ట్ మైలురాయిని అందుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే సీనియర్ టీ20 స్క్వాడ్‌కు అజిత్ అగార్కర్ సెలెక్షన్ కమిటీ వైభవ్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. జూన్ 26 నుంచి ఐర్లాండ్ సిరీస్ స్టార్ట్ అవ్వబోతుండగా, హోటల్ రూమ్‌లో వైభవ్‌కు టీమిండియా అఫీషియల్ జెర్సీని అందజేశారు. దీనికి సంబంధించిన ఎమోషనల్ వీడియోను బీసీసీఐ తన అఫీషియల్ హ్యాండిల్‌లో షేర్ చేసింది. టీమ్ ప్రసిద్ధ త్రోడౌన్ స్పెషలిస్ట్ రఘు స్వయంగా వైభవ్ రూమ్‌కు వెళ్లి కిట్ బాక్స్ ఇచ్చాడు. రఘును చూడగానే వైభవ్ ఎంతో వినయంగా అతని పాదాలకు నమస్కరించి బ్లెస్సింగ్స్ తీసుకోవడం ఫ్యాన్స్ మనసులను గెలుచుకుంది. జెర్సీని చేతిలోకి తీసుకున్న తర్వాత వైభవ్ సూర్యవంశీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. "నిజంగా ఈ అనుభూతిని చెప్పడానికి మాటలు రావడం లేదు. ఏ కల కోసమైతే నేను ఫస్ట్ డే బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ కోసం క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లానో, ఆ డ్రీమ్ ఈరోజు నెరవేరింది. నా లైఫ్ లో మోస్ట్ ఇంపార్టెంట్ స్టెప్ కంప్లీట్ అయింది. ఇది ఒక కలలా అనిపిస్తోంది. ఆ బ్లూ టీషర్ట్ పై నా పేరు చూడగానే ముఖంలో నవ్వు ఆపుకోలేకపోయా. కొన్నిసార్లు మనం అస్సలు ఊహించని అద్భుతాలు మన లైఫ్ లో జరుగుతాయి,

# గాయంతో టీ20 జట్టు నుంచి నితీశ్ ఔట్..!



ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తర్వాత ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తొడ కండరాల గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. కాగా, నితీశ్ స్థానంలో యువ ప్లేయర్ సూర్యాంశ్ షెడ్జెను బీసీసీఐ మంగళవారం జట్టులోకి ఎంపిక చేసింది. జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌తో , జులై 1 నుంచి ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్ ముగిసింది. భారత జట్టు త్వరలో ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఇందులో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగనుంది. జూన్ 26, జూన్ 28 తేదీల్లో ఐర్లాండ్ వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే బీసీసీఐ.. టీమిండియా జట్టును ఎంపిక చేసింది. కానీ మ్యాచ్‌లకు మూడు రోజుల ముందు టీమిండియాకు షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గాయం కారణంగా ఈ సిరీస్‌లకు దూరమయ్యాడు. ఇప్పటికే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టీ20 జట్టు నుంచి వైదొలగగా.. తాజాగా తొడ కండరాల గాయం కారణంగా ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో టీ20 సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండడని బీసీసీఐ తెలిపింది. దీంతో ఈ సిరీస్‌లుకు నితీశ్ ప్లేసులో బీసీసీఐ సూర్యాంశ్ షెడ్జెను ఎంపిక చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతూ.. నితీశ్ రెడ్డి గాయపడ్డాడు. నిజానికి నితీశ్‌కు చిన్నదెబ్బే తగిలిందని అంతా భావించారు. కానీ ఎమ్మారైలో అసలు విషయం తెలిసింది. తొడ కండరాలకు గాయమైందని.. అతడు కోలుకునేందుకు నాలుగు వారాల టైమ్ పడుతుందని సమాచారం. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టు ఇదే: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ, సూర్యాంశ్ షెడ్జె.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న రోహిత్ శర్మ



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును అందుకున్నాడు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అత్యున్నత పురస్కారాన్ని హిట్ మ్యాన్ స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువు కేంద్ర మంత్రులు, ప్రముఖులు, అవార్డు గ్రహితలు హాజరయ్యారు. రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా రోహిత్ శర్మ అవార్డు స్వీకరించే క్రమంలో అతని సతీమణి రితికా సజ్దే సంతోషం వ్యక్తం చేస్తూ కనిపించారు. క్రికెట్‌లో దేశానికి అందించిన సేవలు గానూ రోహిత్ శర్మను ఈ అవార్డు వరించింది. క్రీడా అత్యున్నత పురస్కారమైన ఖేల్ రత్న అవార్డును కూడా రోహిత్ శర్మ ఇప్పటికే అందుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. ఇంగ్లండ్ పర్యటనలో జరిగే వన్డే సిరీస్‌తో రోహిత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు అవార్డులు దక్కాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించగా.. ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు దక్కింది. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

## వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా

# శ్రీచరణి



భారత స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా నిలిచింది. ఈ ఘనతను అందుకున్న తొలి తెలుగు మహిళా క్రికెటర్‌గా శ్రీచరణి గుర్తింపు పొందింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి అగ్రస్థానాన్ని అందుకుంది. ఇంగ్లండ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను అధిగమించి ఈ ఫీట్ సాధించింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మూడు మ్యాచ్‌లు ఆడిన శ్రీచరణి 10 వికెట్లు పడగొట్టింది. గతేడాది జూన్ 28న ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన శ్రీచరణి.. అనతికాలంలోనే వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి 14 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ మూడు స్థానాలు దిగజారి 8వ ర్యాంకులో నిలిచింది. పాకిస్థాన్‌పై ఐదు వికెట్ల ఘనత సాధించినా.. దీప్తి శర్మ టాప్-5 ప్లేస్ కోల్పోయింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచిన శ్రీచరణిని ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సోషల్ మీడియా వేదికగా శ్రీచరణిపై ప్రశంసల జల్లు కురిపించారు. గతేడాదే శ్రీచరణితో మాట్లాడానని, క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి ఆమె చెప్పిన విషయాలు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే.. ప్రతిఫలం తప్పక లభిస్తుందని చెప్పడానికి శ్రీచరణి నిదర్శనమన్నారు. యావత్ రాష్ట్రం శ్రీచరణిని చూసి గర్విస్తోందని, మరిన్ని రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై భారీ విజయాలు సాధించిన భారత్.. సౌతాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టు తమ తదుపరి మ్యాచ్‌లను బంగ్లాదేశ్‌తో పాటు పటిష్టమైన ఆస్ట్రేలియాలతో ఆడాల్సి ఉంది. భారత్ సెమీస్ చేరాలంటే.. పటిష్టమైన ఆస్ట్రేలియాను భారత మహిళల జట్టు ఓడించాలి. లేదంటే సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. జూన్ 25న బంగ్లాదేశ్‌తో, జూన్ 28న ఆస్ట్రేలియాతో భారత తమ చివరి లీగ్ మ్యాచ్‌లను ఆడనుంది.

# యశస్వి జైస్వాల్‌పై కన్నేసిన ముంబై ఇండియన్స్



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు తమ జట్లను బలోపేతం చేయడంపై ఫ్రాంచైజీలు దృష్టిసారించాయి. ప్లేయర్స్ ట్రేడింగ్ విండో ఓపెన్ కావడంతో ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం బేరసారాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్ స్వాప్ డీల్‌ను పూర్తి చేసుకున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ మాజీ కెప్టెన్ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. అందుకు ప్రతీగా కుల్దీప్ యాదవ్ లక్నో టీమ్‌లోకి వెళ్లిపోయాడు. ఈ స్వాప్ డీల్ విషయాన్ని ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ స్వాప్ డీల్ నేపథ్యంలో మరో బిగ్ డీల్ గురించి సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ జరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ముంబై ఇండియన్స్ కన్నేసినట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు సిద్ధమైన హార్దిక్ పాండ్యా కోసం రాజస్థాన్ రాయల్స్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్లేయర్ ట్రేడ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు ముంబై ఇండియన్స్‌ను రాజస్థాన్ రాయల్స్ సంప్రదించినట్లు ఓ క్రికెట్ వెబ్‌సైట్ పేర్కొంది. అయితే ఇదు అదునుగా భావించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాకు బదులుగా యశస్వి జైస్వాల్‌ను ఇవ్వాలని కండిషన్ పెట్టినట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌ను అడగడంతో రాజస్థాన్ రాయల్స్ పునరాలోచనలో పడినట్లు సమాచారం. మరోవైపు యశస్వి జైస్వాల్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో యశస్వి జైస్వాల్ అనవసర ఒత్తిడికి గురవుతున్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా వైభవ్ సూర్యవంశీ ధాటికి యశస్వి జైస్వాల్‌కు తగిన గుర్తింపు కూడా దక్కడం లేదు. ఈ క్రమంలోనే వీలైనంత త్వరగా రాజస్థాన్ రాయల్స్‌ను యశస్వి జైస్వాల్ వీడాలని వీరేంద్ర సెహ్వాగ్, అంబటి రాయుడు వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ముంబై ఇండియన్స్‌లోకి వెళ్లే అవకాశం వస్తే యశస్వి జైస్వాల్ కళ్లు మూసుకొని వెళ్తాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టుకే ఆడే యశస్వి జైస్వాల్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌లో చేరితే అతని విలువు రెట్టింపు కానుంది. రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండగా.. హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ జట్టును వీడేందుకు సిద్ధం కావడంతో కొత్త సూపర్ స్టార్‌ను తయారు చేయడంపై ముంబై ఇండియన్స్ ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతోంది. ఈ క్రమంలోనే జైస్వాల్‌కు ముంబై ఇండియన్స్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న యువ ఆటగాళ్లలో యశస్వి జైస్వాల్‌కు మాత్రమే మూడు ఫార్మాట్లు ఆడగలిగే సత్తా ఉంది.

## మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీనిపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సమంత ప్రగ్నెన్సీ విషయంలో చిరు ఈ కామెంట్ చేశారా అని పలువురు ముచ్చటించుకుంటున్నారు. ఇక జూన్ 19న విడుదలైన 'మా ఇంటి బంగారం' మొదటి రోజునుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ముఖ్యంగా సమంత నటన, భావోద్వేగ సన్నివేశాలు, కుటుంబ నేపథ్యం, యాక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు

### కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం




టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'పెద్ది' విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ పక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం.

## వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ



ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం 'ఫౌజీ' 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో 'ఫౌజీ' కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్

, ంచినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు 'ప్రభాస్ నామ సంవత్సరం'గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు

## హీరోయిన్లను గౌరవంగా చూపించడంలో లోటు ఉంది



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇటీవల 'ఓ రోమియో', 'ఓదెల-2' వంటి చిత్రాలతో అలరించిన తమన్నా... స్పెషల్ సాంగ్స్‌లోనూ మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తోంది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో, బాలాజీ టెలిఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 26న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్లను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూసే విధానం తనకు అస్సలు నచ్చలేదని తమన్నా చాలా ఓపెన్‌గా చెప్పింది. సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుంటుందని, హీరోయిన్లను స్క్రీన్‌పై గౌరవప్రదంగా చూపించే విషయంలో అక్కడ కొంత లోటు కనిపిస్తోందంటూ తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టింది. భారతీయ సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన పాటలు, డ్యాన్సులకు చాలా ప్రాధాన్యత ఉంటుందని... ఈ విషయాన్ని తాను కెరీర్ ప్రారంభంలోనే గ్రహించానని తమన్నా తెలిపింది. బాలీవుడ్‌లో కేవలం యాక్టింగ్ మాత్రమే చేసే హీరోయిన్లు కొందరైతే, గ్లామర్ పాత్రలకే పరిమితమయ్యే వాళ్లు మరికొందరు ఉంటారని విశ్లేషించింది. కానీ, కేవలం ఒకే యాంగిల్‌కు పరిమితం కాకుండా... అటు గ్లామర్ చూపిస్తూనే, ఇటు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయగలిగిన వారే ఇండస్ట్రీలో సూపర్ స్టార్లుగా ఎదుగుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.



## విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.

## వారసత్వం ఉన్నా...కష్టపడితేనే ఫలితం

### ప్రేక్షకులు ఊరికే ఆదరిస్తానుకోరాదు -నటుడు రామ్ చరణ్



సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు.ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి. 'ఆర్ఆర్ఆర్' థియేటర్లలో విడుదలైన తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. దానివల్ల పాశ్చాత్య దేశాల ప్రజలకు కూడా సినిమా చేరి, ఆస్కార్ నామినేషన్ వరకు వెళ్లేలా క్రేజ్ పెరిగింది. భారతదేశంలో ఇప్పటికీ ఒక కుటుంబానికి అత్యంత తక్కువ ఖర్చుతో దొరికే వినోదం సినిమానే. థియేటర్లలో పాప్‌కార్న్ ధరలు కాస్త తగ్గితే ఇంకా బాగుంటుంది. సినిమా అనేది ఓ భావోద్వేగం.. అది ఎప్పటికీ అలానే ఉంటుంది. దేశభక్తి కథలకు ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి. ఒక సినిమా రూ.500 కోట్లు లేదా రూ.800 కోట్లు వసూలు చేస్తోందంటే, దానర్థం దేశంలోని ప్రజలు ఆ కథను తమ సొంత కథగా భావించి ఆదరిస్తున్నారనే. దేశాన్ని ఏకం చేసే ఇలాంటి సినిమాలు రావడం గొప్ప విషయం' అని రామ్ చరణ్ తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com